AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

epaper.aakshitha.com
twitter akshithanews
akshithatelugudaily
శుక్రవారం 18, జూలై 2025
సంపుటి : 15
సంచిక : 254
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్

# హస్తినకు వెళ్లకుండా ఫామ్‌హౌస్‌కు వెళ్ళాలా!

- కేసీఆర్ కుటుంబానికి కడుపునిండా విషమే
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టికోసం మహా సిఎంతో మాట్లాడుతా
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కేసీఆర్‌కే తప్ప కేటీఆర్‌కు కాదు
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడి యాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు.

వార్త 2లో



## బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

- ఇది ముమ్మాటికీ ఆమోదయోగ్యమేనని ప్రకటన
- న్యాయనిపుణులతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి
- బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు
- తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం

వివరాలు 2లో..



## ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

- పసలేని వాదనలతో ప్రజలను తప్పదోవ పట్టించే చర్యలు
- అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కేసీఆర్ రావాలి
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ

వివరాలు 2లో..

## హెచ్‌సిఎ అక్రమాల వెనక కేటీఆర్, కవిత

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణ

వివరాలు 2లో..

## కేసీఆర్ సర్కార్‌లో వేలాది ఫోన్ల ట్యాపింగ్

సిట్ విచారణలో తీన్మార్ మల్లన్న

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ పాలనలో వేల ఫోన్లు ట్యాప్ చేసి ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ఖూనీ చేసిందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శించారు. గురువారం ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డ్ చేశారు. విచారణ అనంతరం మల్లన్న మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టు సానుభూతిపరులనే ఆరోపణలతో మా ఫోన్లు ట్యాపింగ్ చేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో తన రెండు ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయని తెలిపారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా, ప్రజల అభిష్టానికి మద్దతుగా పోరాడుతున్నాననే నా ఫోన్ ట్యాప్ చేశారన్నారు. నాతో పాటు నా అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని.. మా కదలికలు తెలుసుకోవడానికి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం అప్పటి ప్రభుత్వానికి ఏమి వచ్చిందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరమని.. ట్యాపింగ్‌కి పాల్పడిన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో నా అభిప్రాయాన్ని సిట్ అధికారులకు చెప్పానని.. అవసరమైతే మళ్ళీ పిలుస్తామని అధికారులు చెప్పారని తెలిపారు.



## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- ప్రాజెక్టులు అవసరమైన భూ సేకరణకు మద్దతు
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

వార్త 2లో

## హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

గచ్చిబౌలి పిఎస్‌లో కేసు కొట్టివేత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసును హైకోర్టు కొట్టేసింది. కాగా, సొసైటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు జూన్ 20న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా గురువారంఈ కేసు తీర్పు వెల్లడించింది హైకోర్టు. ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

గత ప్రభుత్వం డబుల్ ఇళ్లతో మోసం
ఇందిరా మహిళా శక్తిలో
మంత్రి వివేక్



వార్త 2లో

# బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

ఇది ముమ్మాటికీ ఆమోదయోగ్యమేనని ప్రకటన

న్యాయనిపుణలుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి

బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు

తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితువు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధించిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.

# ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

పసలేని వాదనలతో ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలు

అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కేసీఆర్ రావాలి

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సిఎంల భేటీపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సీఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్ళీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బెసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ మీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండని సవాల్ చేశారు. అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుందని అన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాదనలు కట్టిపెట్టాలని అన్నారు. బిఆర్ఎస్ నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి పసలేని వాదనలు చేస్తున్నారని మహేశ్ కుమార్ అన్నారు.

# హెచ్‌సిఎ అక్రమాల వెనక కేటీఆర్, కవిత

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏలో అక్రమాల వెనుక మాజీ మంత్రి కేటీఆర్ , ఎమ్మెల్సీ కవిత హస్తముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు టీసీఏ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో మరికొందరు అక్రమార్కులు కూడా ఉన్నారని.. వారిపైనా విచారణ జరిపించాలని కోరారు. జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలావుంటే ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. తనకు సంబంధం లేని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహారంలో తలదూర్చడంతో అధికారులు ఎలక్షన్ రెడ్డిపై వేటు వేశారు. కాగా, హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్‌లో భారీగా నిధుల అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు– హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్ జగన్నాథ్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కుమార్, శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్ భార్య కవిత మొత్తం ఆరుగురిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు.

# హస్తినకు వెళ్లకుండా ఫామ్‌హౌస్‌కు వెళ్ళాలా!

కేసీఆర్ కుటుంబానికి కడుపునిండా విషమే

కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా

పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా

తుమ్మిడిహట్టికోసం మహా సిఎంతో మాట్లాడుతా

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి

అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది

సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి

తన సవాల్ కేసీఆర్‌కే తప్ప కేటీఆర్‌కు కాదు

విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు

ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్ఛంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా? అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి? హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు–న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ– చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే–టె–డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాలేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్‌ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి

ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు

సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు–చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ–, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷–లాంట్లు–, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ–, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు–గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

గత ప్రభుత్వం డబుల్ ఇళ్లతో మోసం

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మంత్రి వివేక్

మెదక్, అక్షిత ప్రతినిధి :

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం మెదక్ లో ఇందిరా మహిళాశక్తి సంబురాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. మొదటి విడత నిదిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని.. వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో మహిళలకు పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన అందరికీ సర్కార్ పథకాలు ఇస్తున్నామని.. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, క్యాంటీ–న్లు ఇస్తున్నామని అన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధుల విషయంలో బీజేపీ ఎంపీలు కృషి చేయాలని అన్నారు మంత్రి వివేక్. హామీల అమలుపై ప్రతి నెల రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని అన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా పాలనలో ప్రజల సమస్యలకోసం కంకణ బద్ధులై పనిచేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఖజానా చూస్తే అప్పులే ఉన్నాయని. 60 వేల కోట్ల అప్పులు రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్లకు టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకెళ్లిందని అన్నారు. ఖజానా మొత్తం ఖాళీ అయిందని.. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసిందని మంత్రి వివేక్ అన్నారు. పదేళ్లలో గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెదక్ నియోజకవర్గంలో 9 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు మంత్రి వివేక్. ఖజానా ఖాళీ ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ప్రతిపక్షాలు ప్రశ్నించాయని.. ముఖ్యమంత్రి మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు మేలు చేయాలని గరీబీ హటావో స్కీం తీసుకొచ్చారని.. బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిరమానందన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





## - నాంపల్లి మండల వైద్యాధికారి భవాని

నాంపల్లి, అక్షిత న్యూస్:

మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల కస్తూరిబా గాంధీ పాఠశాలలో గురువారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 258 మంది పిల్లలకు ఆరోగ్య సమస్యల కోసం పరీక్షలు నిర్వహించారు. హాస్టల్ వంటగదిని తనిఖీ చేసి సరైన నీటి పారుదల వ్యవస్థను నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రంగా పొడిగా ఉంచాలని కోరారు. పిల్లలకు సాధారణ ఆరోగ్య సమస్యల కోసం రక్త పరీక్షలు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచిత మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి భవాని, డాక్టర్ తరుణ్, ఎమ్మెల్ హెచ్పీలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్ లు, ఆశ వర్కర్లు సిబ్బంది, శిబిరానికి హాజరయ్యారు.

# భద్రతపై మహిళలకు భరోసా కల్పించడం కోసం షీ టీం ఏర్పాటు



వరంగల్, అక్షిత బ్యూరో:

నర్సంపేట డివిజన్ పరిధిలోని మహిళలు, విధ్యార్థునులకు భద్రతపై భరోసా కల్పించడంలో భాగంగా నర్సంపేటలో ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. నర్సంపేట డివిజన్ పరిధిలో మహిళల భద్రత కోసం నర్సంపేట పట్టణ కేంద్రంలో పోలీస్ సిబ్బంది నివాస సముదాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం కార్యాలయాన్ని వరంగల్ లాంఛనంగా ప్రారంభించగా. నర్సంపేట షీ టీం విభాగం తొలి ఎస్.ఐగా నియమించబడిన స్వాతిని పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం విభాగం నిర్వహించాల్సిసన విధులపై షీ టీం ఏసిపి సదయ్య పోలీస్ కమిషనర్‌కు వివరించగా, మహిళ, కాలేజీ,పాఠశాల విధ్యార్థునుల భద్రత కోసం షీ టీం తరుపున కాలేజీ విధ్యార్థునులు అకతాయిల నుండి తమకు తాము రక్షించుకొనేందుగాను షీ టీం ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫేన్స్‌లో భాగం విద్యార్థునులకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ అందించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నర్సంపేట పట్టణంలో పదుల సంఖ్యల ఉన్నత విద్యకు సంబంధించిన కళాశాలతో పాటు, చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో వివిధ అవసరాల కొసం నర్సంపేట నగరానికి వచ్చి పోయే మహిళలతో పాటు స్థానిక మహిళలు, విద్యార్థునులకు భద్రత కల్పించడం కోసమే నర్సంపేటలో షీ టీం విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం మూడు షీ టీంలు పనిచేస్తున్నాయని. ఎవరైన ఆకతాయిలు మహిళలను వేధించిన, ల్కెంగిక వేధింపులు గురిచేసిన తక్షణమే నర్సంపేట టీం విభాగం ఫోన్ నంబర్ 8712552326 సమాచారం అందించాల్సి వుంటుందని. నర్సంపేటలో ఏర్పాటు చేసినట్లే రాబోవు రోజుల్లో జనగామ జిల్లా కేంద్రంలోను షీ టీంను ఎర్పాటు చేయడం జరుగుతుందని. అదే విధంగా అవకాశాన్ని బట్టి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరిన్ని షీ టీం బృందాలను ఎర్పాటు చేయడం జరుగుతుందని.ల ఈ కార్యక్రమములో ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్, నర్సంపేట,షీ టీం ఏసిపిలు రవీందర్ రెడ్డి, సదయ్య, వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీం ఇన్స్‌స్పెక్టర్ సుజాత, నర్సంపేట ఇన్స్‌స్పెక్టర్ రఘు, దుగ్గొండి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సాయిరమణ, నర్సంపేట డివిజన్ ఎస్.ఐలు ఇతర పోలీస్‌సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.నర్సంపేట, ఖానాపూర్, దుగ్గొండి పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపివరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం నర్సంపేట డివిజన్ పరిధిలోని నర్సంపేట,దుగ్గొండి, ఖానాపూర్ పోలీస్ స్టేషన్లతో పాటు, నర్సంపేట ఏసిపి, దుగ్గొండి సర్కిల్ పోలీస్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ అధికారులు పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ పనీతీరూ, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.

# ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి డివిజన్ లోగల కాంతివనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ హెచ్ సెలూన్ ను మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , పిఏసీ ఛైర్మెన్, స్థానిక శాసనసభ్యులు అరికపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు పలువురు ప్రముఖులతో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంతివనంలో నూతన హంగులతో 10వ బ్రాంచ్ ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ ను ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఈ సెలూన్ దినదినాభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్ లను ప్రారంభించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సెలూన్ నిర్వాహకులు విచ్చేసిన అతిథులను శాలువా కప్పి బోకేలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు, సెలూన్ నిర్వాహకులు మాదాసు రమేష్, ఉపేందర్ వారి కుటుంబ సభ్యులు తిరుపతి, సింహాద్రి, బాలు యాదవ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్ 21 చందానగర్‌లో చైన్ మెన్‌లు లేక అక్రమ కట్టడాల జోరు..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని సర్కిల్ 21 చందానగర్ లో విపరీతమైన అక్రమ కట్టడాలు జోరు అందుకున్నవి ఎందువలన అంటే గత నెల 25 06 2025 నాడు అంటే దాదాపు 22 రోజుల క్రితం ఇద్దరు చైన్ మెన్ లు ఒకేసారి పదోన్నతలు చెంది బదిలీ కావడం జరిగింది వీరి స్థానాలలో ఇంతవరకు ఎలాంటి అధికారులు రాలేరు జోనల్ కమిషనర్ కూడా ఇంతవరకు సర్కిల్ 21 పైన ఆలోచన చేయలేరు అలాగే జోనల్ సి పి కూడా ఇంతవరకు చైన్ మెన్ల గురించి ఆలోచించకపోవడం



విడ్డూరం ఎందుకంటే అధికారులు ఎ. సి పి గాని మరియు టి పి ఎస్ లు గాని అనుమతులు లేని అక్రమ కట్టడాల చెంతకు వీరు వెళ్ళలేరు గ్రౌండ్ రిపోర్టు తేలేరు ఇదే అదునుగా అక్రమ నిర్మాణదారులు భారీ ఎత్తుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు జి హెచ్ ఎం సి నిధులకు గండి కొడుతున్నారు తెలంగాణ రాష్ట్రానికి నష్టం ఏర్పడుతుంది కావున నిరంతరం ప్రజల క్షేమమే ఆలోచన చేస్తూ తిరిగే మిద్దెల మల్లారెడ్డి వెంటనే సర్కిల్ 21లో చైన్ మెన్ లను తక్షణమే ఏర్పాటు చేయాలని మీడియా ద్వారా అధికారులను కోరుతున్నారు.

## వికారాబాద్ శివరాం నగర్ కాలనీ ఘనంగా నిర్వహించడం జరిగింది

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాదం అశోక్ మరియు జిలాని ఆధ్వర్యంలో

జూలై 17 అక్షిత.వికారాబాద్. బ్యూరో

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివరాం నగర్ కాలని 32 వ వార్డులో బోనాల పండుగ సందర్భంగా వార్డు నాయకుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ అర్ధ.సుధాకర్ రెడ్డి గారు ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దోమ. శ్రీధర్, శ్రీనివాస్



ముదిరాజ్,గోల్డ్ స్మిత్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ చారి మరియు వార్డు ముఖ్య నాయకులు బాదాం. అశోక్, జీలని, రహీం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్లే కార్డుతో భారీ ప్రదర్శన





## -అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం మయూరి సెంటర్ అమరవీరుల స్తూపం దగ్గర నుండి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనను ప్లే కార్డుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేసుకుంటూ జడ్పీ సెంటర్ వరకు నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా టియుజెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తొలిదశ ఉద్యమంలో 369 మంది తుపాకి తూటాలకు బలియైనారు మలి దశలో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు శారీరకంగా వృత్తి రిత్యా ఆర్థిక పరంగా అన్ని రకాలుగా నష్టపోయారని అన్నారు. ఇప్పటి ప్రభుత్వమైనా ఉద్యమకారులకు అన్ని రకాలుగా సహకరిస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు.పది సంవత్సరాల బిఆర్ యస్ పాలన ఉద్యమకారులు ఆశలను వమ్ము చేసింది. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామిలు నేరవేర్చుతారని కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారం లోకి తీసుకుని వస్తే అనాటి నుండి హామీలు అమలు చేస్తారని సోనియమ్మ రుణం తీర్చుకోవాలని కొండత ఆశతో ఎదురుచూస్తూన్నాము. కానీ మీరు ప్యూచర్ సిటీ మూసీ సుందరీకరణ రీజనల్ రింగ్ రోడ్డు 6 గార్యంటీలు అందాల పోటీలంటూ వేలకోట్లు కేటాయిస్తున్నారు. సంవత్సరాల తరబడి నిత్యం రోడ్ల మీదకెక్కి ఉద్యమాలు చేసి ఒంటి మీద పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోని ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలకు ఉద్యమకారులకు కొంతైనా న్యాయం చేశారా ? కేసిఆర్ కుటుంబం అవసరం లేని ఉపయోగం లేని ప్రాజెక్ట్ పేరుతో కమీషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఉద్యమకారులను విస్మరించారు.మీరూ ఆ బాటలోనే నడవద్దని తక్షణమే ఉద్యమకారులకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి డిమాండ్లను నిరవేర్చాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా ఉద్యమకారుల తరుపున కోరారు.మీరు మ్యానిఫెస్టో పెట్టిన డిమాండ్స్ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపుకార్డులు జారీ చేయాలి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇళ్ళు నిర్మించి ఇవ్వాలి తెలంగాణ ఉద్యమకారులకు ప్రతినెల 30 వేల రూపాయల పెన్షన్ తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత బస్పాసులు మరియు హెల్త్ కార్డులు ప్రభుత్వ పథకాలలో మరియు ఉద్యోగాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రీయాశీలకంగా పని చేసిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబల రామారావు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ అంగిడి బిక్షం ఫక్రుద్దీన్ తునికి పాటి చారి ఉల్లోజు వెంకన్న వి రాజేష్ నాయక్ వడ్డబోయిన వెంకటేశ్వర్లు కొమ్ము రమా కే అరుణ జంపాన అంజయ్య బాలికొండ పాపయ్య తుడుం వీరబాబు గూగులోతు మాంగ్యలాల్ గుమ్మ శాంతమ్మ కాలింగి గురవయ్య కుర్రి ముత్తయ్య చాగంటి ప్రసాద్ బండి వెంకట్ పోలూరి రాము ఎడవెల్లి శ్రీను బయ్యారం శ్రీను రామాంజనేయులు శ్యామ్ ఉపేందర్ బొడ్డు నాగేశ్వరావు మేరీ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి ధన్యవాదాలు

## మర్యాద పూర్వకంగా కలిసిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,శ్రీధర్ బాబు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి కొత్త రైల్వే లైన్లు మరియు ఇతర అభివృద్ధి గురించి చర్చించారు.రైల్వేల పూర్తి నిధులతో ఘట్కేసర్ నుండి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ విస్తరణ పనులను ప్రారంభించడానికి 100 కోట్ల తక్షణ ఆమోదంతో 412 కోట్ల రూపాయలు ఆమోదించినందుకు కేంద్ర రైల్వే మంత్రికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తన తరుపున మరియు భువనగిరి పార్లమెంట్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, జూలై 18 అక్షిత ప్రతినిధి :

వానకాలం సరైన సీజన్ అని ప్రస్తుతం నాట్లు వేస్తే దిగుబడి మంచిగా వస్తుందని నాగార్జునసాగర్ ఎడమ కాలవ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో




జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ డ్యాంలో 560 అడుగుల నీటి మాత్రం ఉందని, అదేవిధంగా ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు విడుదల చేశారనీ ఆయన తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని ఆయకట్టు పరిధిలో రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికే దుక్కిలు దున్ని, నారు మడులు వేసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు బోర్లు బావుల కింద ఇప్పటికే నార్లు వేసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆయకట్టు పరిధిలో వర్షాభావం వల్ల చెరువులు, కుంటలు, కాలువలు ఎండిపోయి ఉన్నాయని నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని దీని వలన భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ప్రస్తుతం ఎడమ కాలుకు నీటిని విడుదల చేసినట్లయితే ఆయకట్టు పరిధిలో రైతులు కొంతమంది నార్లు పోసుకుంటారని కొంతమంది నాట్లు వేసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని షెడ్యూలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన కల్తీ లేని నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పంటలు సాగు చేసుకున్నందుకు పెట్టుబడులకు అవసరమైన రైతు భరోసా, రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఎం.రవినాయక్, తిరుపతి రామ్మూర్తి, పాల్గొన్నారు.

# అమ్మవారికి అభిషేకం నిర్వహించిన వాసవి సంఘం మహిళలు.

డిండి, అక్షిత ప్రతినిధి :



డిండి పట్టణ కేంద్రంలో స్థానిక చెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వాసవి మాతాకు ఆర్యవైశ్య వాసవి మహిళలు భక్తిశ్రద్ధలతో అభిషేకం నిర్వహించి అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని పిల్లాపాపలతో పాడిపంటలతో చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐమావతి,చంద్రకళ, పుష్పలీల,పద్మ,రాధిక, ప్రేమలత, లలితమ్మ,యశోద,శ్రీదేవి,సునీత,సుభద్ర పద్మ,లహరి, పద్మ,సౌజన్య,స్వప్న, సంధ్యా,సరస్వతి,కుమారి,చంద్రకళ, ప్రసన్న, జ్యోతి, లతా,ప్రశాంతి,స్వరూప, ధనలక్ష్మి,గాయత్రి,వాసవి సంఘం నాయకులు కేశవులు,కుమారస్వామి రామస్వామి, వెంకటేశ్వర్లు,జైపాల్,శేఖర్, మల్లేష్ ,రమేష్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఎఫ్‌పీపీసిఏతో ద్వంద ప్రమాణాలు

## సంపాదకీయం...

**ఇంధనం, విద్యుత్ కొనుగోలు వ్యయం సర్దుబాటు (ఎఫ్‌పిపిసిఎ) విధానం వినియోగదారుల నుండి అనవసరంగా, అన్యాయంగా అధిక మొత్తాలను ముందుగానే వసూలు చేయడానికి విద్యుత్ పంపిణీ కంపెనీలకు (డిస్కాం), ప్రసార సంస్థ (ట్రాన్స్‌కో)కు వీలు కల్పించే విధానమది. ఏ ఆర్థిక సంవత్సరానికైనా విద్యుత్ చార్జీలను పెంచరాదని ప్రభుత్వం నిర్ణయిస్తే, అది భరించాల్సిన సబ్సిడీని తగ్గించేందుకు తన రెగ్యులేషన్‌ని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఎపిఈఆర్‌సి) తానే ఉల్లంఘిస్తున్నది. వినియోగదారులకు ట్రూడౌన్ కింద ఈ విద్యుత్ సంస్థలు తిరిగి చెల్లించాల్సిన మొత్తాలు వినియోగదారులకు నేరుగా అందకుండా ఉండే రీతిలో కమిషన్ ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్నది. ఆ మొత్తాలను డిస్కాంలు గుండుగుత్తగా వాటి రెవెన్యూ లోటును తగ్గించేందుకు ముందుగానే పొందే విధంగా కమిషన్ అసంబద్ధ నిర్ణయాలు తీసుకొంటున్నది.**



వ్యవసాయ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా విధానం కింద అదనంగా సరఫరా చేసిన విద్యుత్‌కు అవుతున్న అదనపు వ్యయంలో అధిక మొత్తాన్ని వ్యవసాయేతర విద్యుత్ వినియోగదారులపై మోపే రీతిలో కమిషన్ ఎఫ్‌పిపిసిఎ రేట్లను నిర్ణయిస్తూ, ప్రభుత్వం భరించాల్సిన సబ్సిడీని తగ్గిస్తున్నది. ఒక ఆర్థిక సంవత్సరానికి కమిషన్ చార్జీల ఉత్తర్వును (మార్చి నెలలో) జారీ చేశాక, మరుసటి నెల (తదుపరి ఆర్థిక సంవత్సర ఏప్రిల్ మాసం నుండే) ఎఫ్‌పిపిసిఎ కింద యూనిట్‌కు 40 పైసల చొప్పున చార్జీలకు అదనంగా వినియోగదారుల నుండి వసూలు చేస్తున్న విధానం అనేక విధాలుగా ప్రశ్నార్థకంగా మారింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని డిస్కాంల రెవెన్యూ లోటును భర్తీ చేసే విధంగా కమిషన్ చార్జీలను నిర్ణయించాక, మరుసటి నెల నుండే ఇలా అదనపు మొత్తాలను వసూలు చేసుకొనేందుకు డిస్కాంలకు అనుమతి ఇవ్వటం అంటే, కమిషన్ చేసిన నిర్ధారణలు రెండు విధాలుగా అసమగ్రమైనవి, అవాస్తవికమైనవి అని భావించాలి. దీనివల్ల డిస్కాంలు వినియోగదారుల నుండి చాలా అధిక మొత్తాలను అనవసరంగా, ముందస్తుగా వసూలు చేయడానికి వీలు కలుగుతున్నది. డిస్కాంల రెవెన్యూ లోటును వాస్తవంగా ఉండేదాని కన్నా తక్కువగా కమిషన్ నిర్ధారించి, చార్జీలను నిర్ణయిస్తే, ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీ అవసరం తగ్గించడానికి దారితీస్తున్నది. చార్జీలను పెంచలేదని చూపుతూ, ఏడాది అంతా యూనిట్‌కు 40 పైసల చొప్పున అదనంగా వసూలు చేయటంతో పాటు, వేల కోట్ల రూపాయలను ఆర్థిక సంవత్సరం ముగిశాక ట్రూఅప్ కింద డిస్కాంలు క్లెయిమ్ చేయడానికి దారితీస్తున్నది. కమిషన్‌లో దాఖలు చేసిన పిటిషన్ల ప్రకారం, 2024-25 సంవత్సరానికి, రాష్ట్రంలోని మూడు డిస్కాంలు కలిపి ఎఫ్‌పిపిసిఎ కింద మొత్తం రూ.2376.94 కోట్ల మేరకు ట్రూఅప్ క్లెయిమ్‌లను చూపగా, నెలకు యూనిట్‌కు 40 పైసల చొప్పున అవి వసూలు చేసిన మొత్తం రూ.2787.19 కోట్లు. ఇపిడిసిఎల్ రూ.1292.28 కోట్ల మేరకు ట్రూడౌన్ క్లెయిమ్‌ను చూపింది. ఆ మేరకు అనవసరంగా వినియోగదారుల నుండి ఇపిడిసిఎల్ వసూలు చేయడం ఎఫ్‌పిపిసిఎ విధానం ఎంత లోపభూయిష్టంగా ఉన్నదీ స్పష్టం చేస్తున్నది. కాగా, వసూలు చేసిన మొత్తంతో కలిపి ఎస్‌పిడిసిఎల్ రూ.1599.33 కోట్లు, సిపిడిసిఎల్ రూ.963.77 కోట్ల మొత్తాన్ని ట్రూఅప్ కింద చూపడం అనేక ప్రశ్నలకు తావిస్తున్నది. ఇలాంటి వ్యత్యాసాలకు కారణమైన అంశాలపై వివరమైన అధ్యయనం చేయాల్సి ఉంది. మూడు డిస్కాంల క్లెయిమ్‌లను సర్దుబాటు చేసి వినియోగదారులకు రూ.449.60 కోట్లు ట్రూడౌన్ కింద తిరిగి ఇవ్వజూపటం ఘనకార్యమన్నట్లు మూడు డిస్కాంల సిఎండిల తరపున ఇచ్చిన వివరణ హాస్యాస్పదం. మూడు డిస్కాంలు గత ఆర్థిక సంవత్సరంలో యూనిట్‌కు రూ.40 పైసల చొప్పున వినియోగదారుల నుండి వసూలు చేసిన రూ.2787.19 కోట్ల నుండి రూ.449.60 కోట్ల మొత్తాన్ని వినియోగదారులకు తిరిగి ఇవ్వజూపుతున్నాయి తప్ప తమ వ్యయాన్ని తగ్గించుకొని, పొదుపు చేసి ఈ మొత్తాన్ని వినియోగదారులకు ఇవ్వటం లేదు. వాస్తవానికి, కమిషన్ ఉత్తర్వులో అనుమతించిన చార్జీలకు మించి గత ఆర్థిక సంవత్సరంలో రూ.2787 కోట్ల మేరకు వినియోగదారులపై అదనపు భారాన్ని మోపాయి.

ట్రాన్స్‌కో వసూలు చేయాల్సిన ప్రసార చార్జీలను, డిస్కాంలు వసూలు చేయాల్సిన పంపిణీ చార్జీలను కమిషన్ అయిదేళ్ళ నియంత్రణ కాలానికి ఏటా ఎంత ఉండాలో నిర్ణయిస్తూ బహుళ సంవత్సర చార్జీల (ఎంవైటి) ఉత్తర్వులను జారీ చేస్తున్నది. ప్రసార, పంపిణీ వ్యాపారాలకు సంబంధించి ట్రాన్స్‌కో, డిస్కాంల రెవెన్యూ అవసరాలలో వస్తున్న తేడాలను బట్టి వచ్చే ట్రూ అప్ లేదా ట్రూ డౌన్ మొత్తాలను అయిదేళ్ళ నియంత్రణ కాలం ముగిశాక సర్దుబాటు చేయాలని కమిషన్ రెగ్యులేషన్‌లో నిర్దేశించింది. డిస్కాంల విద్యుత్ సరఫరా వ్యాపారానికి సంబంధించి, ఏడాది ముగిశాక కమిషన్ ఇస్తున్న ట్రూ అప్ సర్దుబాటు ఉత్తర్వుల ప్రకారం ఎన్ని నెలల పాటు నెలకు యూనిట్‌కు మూడు డిస్కాంలు వసూలు చేసుకొనేందుకు అవసరమైన మొత్తాలను కమిషన్ నిర్ణయిస్తున్నది. ప్రతి నెలా వినియోగదారుల నుండి వసూలు చేస్తున్నాయి. సాధారణంగా, విద్యుత్ సరఫరా వ్యాపారానికి డిస్కాంలు ట్రూఅప్ మొత్తాలను చూపుతున్నాయి. ప్రసార, పంపిణీ వ్యాపారాలకు సంబంధించి, ట్రాన్స్‌కో, డిస్కాంలు ప్రతిపాదించిన, కమిషన్ అనుమతించిన మేరకు నియంత్రణ కాలంలో ఏటా అవి పెట్టుబడి వ్యయం చేయటం లేదు. దానివల్ల, వాటి రెవెన్యూ అవసరాలు కమిషన్ ఎంవైటి ఉత్తర్వులలో నిర్ధారించిన దానికన్నా తక్కువగా తేలి, ట్రూడౌన్ మొత్తాలను చూపుతున్నాయి. ఈ ట్రూడౌన్ మొత్తాలు తేలుతున్నది వాటి నిర్వహణ సామర్థ్యం మెరుగుపడటం వల్ల కాదు. అవసరమైన దానికన్నా అధిక మొత్తాలను చార్జీల రూపంలో వసూలు చేస్తుండటం వల్లనే. 2023-24 సంవత్సరంతో ముగిసిన అయిదేళ్ళ నాల్గవ నియంత్రణ కాలానికి ఎ.పి ట్రాన్స్‌కో తన ప్రసార వ్యాపారానికి రూ.1059.75 కోట్ల మొత్తాన్ని ట్రూడౌన్ కింద చూపింది. ఇదిగాక, మరో రూ.510 కోట్ల ట్రూడౌన్ మొత్తాన్ని గత ఆర్థిక సంవత్సరానికి డిస్కాంల రెవెన్యూ లోటును తగ్గించేందుకు కమిషన్ విద్యుత్ సరఫరా చార్జీల ఉత్తర్వులో సర్దుబాటు చేసింది. దానివల్ల, చార్జీలను పెంచరాదని నిర్ణయించిన ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీ అవసరం ఆ మేరకు తగ్గింది. కమిషన్ అలా సర్దుబాటు చేయకుండా ఉంటే, ఆ మొత్తాన్ని కూడా డిస్కాంలు వినియోగదారులకు తిరిగి చెల్లించాల్సి వచ్చేది. అదేవిధంగా, డిస్కాంలు తమ పంపిణీ వ్యాపారానికి నాల్గవ నియంత్రణ కాలానికి చూపిన ట్రూఅప్, ట్రూడౌన్ క్లెయిమ్‌ల మొత్తాల నుండి 2024-25 సంవత్సరానికి రెవెన్యూ లోటులో ఎస్‌పిడిసిఎల్‌కు సంబంధించి రూ.2000 కోట్లు, ఇపిడిసిఎల్‌కు రూ.1800 కోట్లు, సిపిడిసిఎల్‌కు రూ.1400 కోట్ల మేరకు సర్దుబాటు చేసింది. ఆ మేరకు కూడా ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీ అవసరం తగ్గింది. వినియోగదారులకు తిరిగి చెల్లించాల్సిన మొత్తం రాకుండా పోయింది.

# బౌరంపేట్ రోడ్డు విషయంలో మున్సిపాలిటీకి సంబంధం లేదు..


### దుండిగల్ పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ లో సర్వేనెంబర్ 166 లో ఉన్న రైతులు ఇంతకుముందు ఉన్నటువంటి రోడ్డుకు అదనంగా వెడల్పు చేసుకుంటూ రోడ్డు వేసుకుంటున్నారు,ఇట్టి రోడ్డు మున్సిపాలిటీ వారికి ఎటువంటి సంబంధం లేదు. ఇట్టి రోడ్డుకు మున్సిపాలిటీ నుంచి ఎటువంటి బడ్జెట్ కేటాయింపులు జరగలేదు, మాస్టర్ ప్లాన్ లో ఉన్నటువంటి రోడ్డును వెడల్పు చేయుటకు కొంతమంది కోరడంతో వారికి నోటీస్



ఇవ్వడం జరిగింది, ఒకవేళ రోడ్డు పర్మిషన్ వస్తే రోడ్డు కొరకు ల్యాండ్ కోల్పోయిన వారికి టీ.డీ.అర్ ఇస్తామని చెప్పడం జరిగింది, కానీ ఈ రోడ్డుకు సంబంధించి మున్సిపాలిటీ ఎటువంటి ప్రాసెస్ చేయక ముందే రైతులు సొంతంగా ఇంతకు ముందున్న రోడ్డు ను మున్సిపాలిటీ వారి పర్మిషన్ తీసుకోకుండా విస్తరణ చేయడం జరుగుతుంది, ఇందులో ప్రభుత్వం భూమి ఉన్నట్లు కొన్ని ఫిర్యాదులు రావడం జరిగింది, అట్టి ఫిర్యాదులు పరిశీలించి చర్యలు తీసుకుంటామని తదుపరి రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ తెలిపారు..



# బహుజన ఉద్యమ సూరీడు

## డా.ప్రభంజన్ యాదవ్

**బహుజన ఉద్యమ పోరాట యోధుడు, జర్నలిస్టు, కేంద్ర ప్రభుత్వ సమాచార అధికారి, కాకతీయ, తెలంగాణ విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ గా పనిచేసిన ప్రభంజన్ యాదవ్ ను వివిధ ఉద్యమ రంగాల్లో, జర్నలిజం రంగంలో ఉన్నవారిలో తెలియని వారుండరు. ఉమ్మడి రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద ఉద్యమాలు తీవ్రస్థాయిలో ఉన్న 1990 దశకంలో కుల, మత వ్యతిరేక ఉద్యమాలు ఉచ్ఛస్థాయిలో ఉన్నాయి. ఏదో ఒక వర్గం వారు మాత్రమే తమ ఇంటిపేరుతో వచ్చే రెడ్డి, రావు, చారిలను తప్పనిసరై తమ పేర్లకు కొనసాగించుకునే వారు. సరిగ్గా, ఈ సమయంలోనే మారోజు వీరన్న ప్రభావంతో వచ్చిన బహుజన వాద ఉద్యమాలలో తెరపైకి తెచ్చారు ప్రభంజన్. తన పేరుకు యాదవ్ అనే కుల నామాన్ని జానపర్చారు. బడుగు బలహీన వర్గాలకు అధికారం దక్కితేనే సామాజిక న్యాయం ఉండనే బలమైన వాదనను ప్రజల్లోకి తీసుకుపోవడంలో కీలక పాత్ర వహించాడు డా.యాదనాల ప్రభంజన్ కుమార్ యాదవ్. ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం గూడూరులో కులవృత్తిలో ఉండే గొల్ల వారి దంపతులకు పెద్ద కొడుకుగా జన్మించిన ప్రభంజన్, అందరిలాగే ఒకటవ తరగతి నుండి పీజీ, ఆపి ఎంఫిల్, డాక్టరేట్ చేశారు.**



తొలుత ఈనాడు పత్రికలో జర్నలిస్టుగా చేరి, తన ఆశయాలకు విరోధంగా యాజమాన్యం ఉందని భావించి ఈనాడును వదిలి వేసాడు. అనంతర కాలంలో సుప్రభాతం, ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన సమయం పత్రికలో సబ్ ఎడిటర్ గా పనిచేశాడు. అప్పుడు ఆ రాణి పత్రికలలో ట్రెయినీ సబ్ ఎడిటర్ గా చేరిన నాకు మిత్రుడయ్యాడు. ప్రతీ అంశంపై విస్తృత అవగాహన, లోతుగా అధ్యయనం చేసే ప్రభంజన్ అనేక అంశాలపై ఎన్నో వ్యాసాలు, పుస్తకాలు రాశారు. ప్రధానంగా గద్దర్ - జననాట్య మండలిపై తన ఎంఫిల్ అధ్యయనపత్ర పుస్తకం, ప్రభంజనం పదం ఇక కరపత్రాలైతే లెక్కేలేదు. 1996 లో కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రసార మంత్రిత్వ శాఖలో ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారిగా వరంగల్ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారిగా ప్రభుత్వ సర్వీసులో చేరారు. అదే సమయంలో వరంగల్ లోని ములుగు డివిజనల్ పీఆర్ ఓ గా ఉన్న నేను ప్రభంజన్ తో కలసి వెంకటాపురం , తాడ్వాయి, ఏటూరునాగారం తదితర ఏజెన్సీ మండలాల్లో అనేక ప్రభుత్వ కార్యక్రమాలపై చైతన్య కార్యక్రమాలను నిర్వహించాం. వ్యక్తిగత జీవితంలో కొద్దిగా ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, మంచి రచయితగా ఎన్నో పుస్తకాలు రాసిన ప్రభంజన్ తన స్వగ్రామం గూడూరులో సత్య శోధక్ అనే స్కూల్ నిర్వహించి అక్కడి పిల్లలకు అభ్యుదయ, సామాజిక చైతన్యం కేంద్రీకృతంగా విద్యను బోధించాడు. ఇదే పేరుతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి గ్రామాల్లో యువతను చైతన్య పరిచాడు. వరంగల్ డీపీఆర్ఓ గా నేను పనిచేసినప్పుడు ప్రభంజన్ వరంగల్, నల్లగొండ జిల్లాల ఫీల్డ్ పబ్లిసిటీ అధికారిగా ఉండేవారు. ఇద్దరం కలసి ఎన్నో ప్రభుత్వ పథకాలపై క్షేత్ర ప్రచార కార్యక్రమాలను చేపట్టాం. అనంతరం, తప్పని పరిస్థితిల్లో న్యూ ఢిల్లీకి బదిలీ చేయించుకున్నాడు. హైదారాబాద్, ఆల్ ఇండియా రేడియోలోను కొద్ది కాలం పని చేసాడు. తాను నమ్మిన విషయంపై మొండిగానే ఉండేవాడు. అదే మొండి తనంతో తన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసాడు. వరంగల్ లో పనిచేసినప్పుడు, కాకతీయ విశ్వవిద్యాలయంలో జర్నలిజం కోర్సును ప్రారంభించడంలో కీలక పాత్ర వహించడంతో పాటు ఆ కోర్సులో పలు సబ్జెక్ట్ లను బోధించాడు. తన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసిన అనంతరం తెలంగాణా విశ్వవిద్యాలయంలో జర్నలిజం ప్రొఫెసర్ గా కూడా జాయిన్ అయ్యాడు. బహుజన ఉద్యమానికి జర్నలిజాన్ని ఓ ఆయుధంగా ఉపయోగించుకొని మండల్ టీవీని ఏర్పాటుచేసి, ప్రభంజన్ మీడియా సర్వీస్ అనే మీడియా గ్రూప్ ను నిర్వహించారు. ఆ గ్రూప్ లో నన్ను యాడ్ చేశారు. రాష్ట్రంతో పాటు దేశంలో బీసీ ఉద్యమాల వార్తలు బీసీలోని వివిధ కుల సంఘాలు అధికారాన్ని చేపట్టడానికి సంఘటితంగా ఉండాల్సిన ఆవశ్యకత, ఇందుకై వివిధ చైతన్య, అవగాహన కార్యక్రమాలను, కార్యాచరణ ప్రణాళికలను నిర్వహించారు. బీసీ ఉద్యమ సాహిత్యాన్ని విస్తృతంగా పోస్ట్ చేసేవారు. ఒక నెల క్రితం ఒక్కసారిగా ఈ గ్రూప్ లోని వారందరినీ తొలగించడంతో పాటు మొత్తం గ్రూప్ నే డిలీట్ చేసాడు. దీనితో, ఏమైందోనని ప్రభంజనం మొబైల్ కు ఫోన్ చేశా. అప్పుడు తెలిసింది, క్యాన్సర్ వ్యాధితో ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడని. ఆదిలాబాద్ జిల్లాలో పనిచేస్తున్న ఆయన సహచరి డా. రేఖ ఆయన పరిస్థితిపై వివరాలంది ంచింది. మళ్లొకసారి మాట్లాడడానికి ప్రయత్నించా కానీ మాట్లాడలేక పోయాను. ఇటీవల కొద్ది రోజుల క్రితం కొద్దిగా కోలుకున్నాడని కొందరు మిత్రులు చెప్పారు. కానీ, 16 .7 .2025, ఆయన మరణ వార్త తెలిసింది. బహుజన ఉద్యమాలకై అయన వెళ్ళని వూరు లేదు, పాల్గొనని సభలేదు. తన చివరి ఊపిరి వరకు బీసీల కొరకుఅలుపెరగని పోరాటం చేసిన నాయకుడు ప్రభంజన్. బీసీ, బహుజన వర్గాలకు అంబేద్కర్ పూలే ఐడియాలజీ తో పని చేస్తూ బహుజన వర్గాలను చైతన్య పరుస్తూ వారి హక్కుల కోసం నిరంతరం తుది శ్వాస వరకు పోరాటం చేసిన నిస్వార్థ మేధావి వై. ప్రభంజన్, తన పార్థీవ శరీరాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించాలని ముందుగానే తెలపడంతో జనగామ మెడికల్ కాలేజీకి అప్పగించారు.

**కన్నెకంటి వెంకట రమణ**

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

ఆట



# ఆండ్రీ రస్సెల్ సంచలన నిర్ణయం

## అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై

## సిరీస్ మధ్యలో రిటైర్మెంట్ ప్రకటన

**అక్షిత ప్రతినిధి :**

వెస్ట్ ఇండీస్ ఆల్ రౌండర్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ తర్వాత ఆట నుంచి తప్పుకోనున్నాడు. జులై 21 నుంచి వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో ఆండ్రీ రస్సెల్‌ను ఎంపిక చేశారు. అయితే అతను సిరీస్ మధ్యలోనే రిటైర్మెంట్ తీసుకుంటాడు.రస్సెల్ రెండో మ్యాచ్ తర్వాత రిటైర్మెంట్ తీసుకుంటాడు. సిరీస్‌లో రెండో మ్యాచ్ జులై 23న జమైకాలోని సబీనా పార్క్ కింగ్‌స్టన్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్ రస్సెల్ చివరి అంతర్జాతీయ మ్యాచ్ అవుతుంది.37 ఏళ్ల ఆండ్రీ రస్సెల్ 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు, నవంబర్ 15న శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో తన తొలి, ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఆరు నెలల తర్వాత 2011లో రస్సెల్ టీ20, వన్డేల్లోకి అరంగేట్రం చేశాడు.ఆండ్రీ రస్సెల్ వన్డేల్లో 4, టీ20ల్లో 3 అర్ధ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో అతని అత్యుత్తమ స్కోరు 92 నాటౌటు, ఇది ఒక రికార్డు. రస్సెల్ ఇన్నింగ్స్ వన్డేలలో తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్ చేసిన ఏ ఆటగాడికైనా అత్యధిక స్కోరు ఇదే. .వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుంది, దీనికి భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. రస్సెల్ దానికంటే ముందే రిటైర్మెంట్ తీసుకోబోతున్నాడు. అతను తన కెరీర్‌లో 2 సార్లు ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమయ్యాడు. వెస్టిండీస్ 2012, 2016లో టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుంది, రెండింటిలోనూ ఆండ్రీ రస్సెల్ కీలక పాత్ర పోషించాడు. 2016 సెమీ-ఫైనల్‌లో అతను టీమ్ ఇండియాపై 20 బంతుల్లో 43 పరుగులు చేశాడు. ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 4 ఓవర్లలో కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చాడు.

# ప్లేయర్లను బోర్డు సరిగ్గా పట్టించుకోవడం లేదు

## వెస్టిండీస్?పై ఫ్రాంచైజీ క్రికెట్? ఎఫెక్ట్ పడింది

## వెస్టిండీస్ జట్టు మాజీ క్రికెటర్ బ్రియన్ లారా

**అక్షిత ప్రతినిధి :**

ప్రపంచ క్రికెట్?లో వెస్టిండీస్ జట్టు ఒకప్పుడు భీకరంగా ఉండేది. కరీబియన్ జట్టుతో మ్యాచ్ అనగానే ప్రత్యర్థులు బెంబేలెత్తిపోయేవారు. కానీ, ప్రస్తుతం విండీస్ క్రికెట్ జట్టు పరిస్థితి పూర్తి భిన్నంగా తయారైంది. అది రోజురోజుకూ పతనమవుతోంది. రీసెంట్?గా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు మ్యాచ్?లో 27 పరుగులకే ఆలౌట్ అవ్వడం దీనికి ఓ ఉదాహరణ. అయితే దీనిపై ఆ జట్టు మాజీ క్రికెటర్ బ్రియన్ లారా స్పందించాడు. జట్టు ఇలా అయిపోవడానికి విండీస్ క్రికెట్ బోర్డే ప్రధాన కారణం అని అన్నాడు. ప్లేయర్లను బోర్డు సరిగ్గా పట్టించుకోవడం లేదని, అందుకే 30 ఏళ్లలోపు ఉన్నవాళ్లు సైతం రిటైర్ అవుతున్నారని అన్నాడు. టాలెంట్ ఉన్న వాళ్లను దేశం కోసం ఆడేలా చేయడంలో బోర్డు విఫలమైందని పేర్కొన్నాడు. ఈ విషయంలో భారత్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డులను చూసి నేర్చుకోవాలని ఫైర్ అయ్యాడు.అంతేకాకుండా వెస్టిండీస్ క్రికెట్? పతనానికి ఫ్రాంచైజీ లీగ్?లే కారణం అని ఆరోపించాడు. భారీగా ఫీజు చెల్లిస్తున్నందున తమ ఆటగాళ్లు జాతీయ జట్టుకు ఆడడం కంటే ఐపీఎల్, బిగ్ బాష్ వంటి ఫ్రాంచైజీ లీగ్?ల్లో ఆడేందుకే ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నాడు. ఈ కారణంగా తమ ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలుకుతున్నారని పేర్కొన్నాడు. ఇందుకు 29ఏళ్ల పూరన్ ఇటీవల కెరీర్?కు రిటైర్మెంట్ ప్రకటించడమే ఉదాహరణగా చెప్పాడు."కెరీర్‌లో తమకు నచ్చిన నిర్ణయం తీసుకునే ఆటగాళ్లు చాలా అనేకం ఉన్నారు. ఇందులో నికోలస్ పూరన్ లాంటి టాలెంటెడ్ క్రికెటర్లూ ఉన్నారు. అతడు 29 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. పూరన్ ఎందుకిలా చేశాడో అందరికీ తెలుసే. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం ఆరుదాకా ఫ్రాంచైజీ లీగ్‌లు ఉన్నాయి. ఇవన్నీ తమ ప్లేయర్లకు భారీగా ఫీజు చెల్లిస్తున్నాయి" అని లారా రీసెంట్?గా ఓ పాడ్?కాస్ట్?లో మాట్లాడాడు. అయితే ఈ పరిస్థితికి విండీస్ బోర్డే కారణం అని లారా అన్నాడు కాగా, 29ఏళ్ల పూరన్ రీసెంట్?గా ఇంటర్నేషనల్ క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించి ఆశ్చర్యపర్చాడు. టీ20 స్టార్ గా పేరున్న పూరన్ పొట్టి ఫార్మాట్?లో 106 టీ20ల్లో 2275 పరుగులు చేశాడు. 61 వన్డేల్లో 1,983 రన్స్ సాధించాడు. ఇందులో 3 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలున్నాయి. అయితే 2026లో టీ20 వరల్డ్?కప్ నేపథ్యంలో పూరన్ రిటైర్మెంట్ ఇవ్వడం విండీస్ జట్టుకు తీవ్ర నష్టం అని చెప్పవచ్చు.



# వేగంగా విస్తరిస్తున్న భారత ఈవీ కార్ల మార్కెట్..

## 2028 నాటికి 7శాతం దాటనున్న వాటా..!

**అక్షిత ప్రతినిధి :**

భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ వేగంగా విస్తరిస్తున్నది. సరఫరా గొలుసులోని, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌కు సంబంధించిన సమస్యలు సకాలంలో పరిష్కరించగలిగితే 2028 ఆర్థిక సంవత్సరానికి భారత్‌లో ఎలక్ట్రిక్ కార్ల వాటా 7శాతాన్ని దాటుతుందని ఓ నివేదిక పేర్కొంది. అమెరికన్ ఈవీ కంపెనీ టెస్లా భారత్లోకి ప్రవేశించినట్లు అధికారికంగా ప్రకటించిన కేర్ ఏజ్ అడ్వైజరీ ఈ నివేదికను విడుదల చేసింది. గత కొద్దిరోజులుగా భారత్‌లోని ఎలక్ట్రికల్ కార్ల అమ్మకాల్లో విపరీతంగా పెరుగుతున్నది. నివేదిక ప్రకారం.. 2021 ఆర్థిక సంవత్సరంలో 5వేల యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. ఈ సంఖ్య 2025 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ సంఖ్య 1.07లక్షలు దాటింది. అయితే, ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలకే ఇప్పటికీ ఈవీ మార్కెట్‌లో పెద్ద వాటా ఉన్నది. పరిశ్రమకు లభిస్తున్న మద్దు కారణంగా ఫోర్ వీలర్స్ విభాగం సైతం వేగంగా అభివృద్ధి చెందుతోంది. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ సమస్యలు పరిష్కరించగలిగితే భారత్‌లో ఈవీ అమ్మకాలు 2028 ఆర్థిక సంవత్సరానికి 7శాతం దాటే అవకాశం ఉంటుందని

కేర్‌ఏజ్ సీనియర్ డైరెక్టర్ తన్వి షా పేర్కొన్నారు.

కొత్త మోడల్స్, చార్జింగ్ మౌలిక సదుపాయాల పెరుగుదల, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (%లూ×%) పథకం కింద బ్యాటరీ స్థానికీకరణ కారణంగా భారత్‌లో ఈవీ రంగానికి గొప్ప అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఫేమ్-3, అధునాతన బ్యాటరీల కోసం పీఎల్ఐ పథకం, బ్యాటరీ ముఖ్యమైన ఖనిజాలపై కస్టమ్ సుంకం మినహాయింపు వంటి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా సరఫరాలో గొలుసు బలోపేతమయ్యేందుకు, ఖర్చులు తగ్గించేందు సహాయపడనున్నాయి. ఈవీలు ఎదుర్కొంటున్న పెద్ద సవాల్ పబ్లిక్ చార్జింగ్ మౌలిక సదుపాయాలు లేకపోవడం. ప్రస్తుతం చార్జింగ్ మౌలిక సదుపాయాలు పెరుగుతున్నాయి. 2022 నాటికి భారత్‌లో 5,151 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఉండగా.. 2025 ప్రారంభానికి ఈ సంఖ్య 26వేలు దాటింది. ఈ వృద్ధి రేటు ఏటా 72 శాతానికి పైగా ఉంది. మహారాష్ట్ర, ఢిల్లీ, తమిళనాడు, గుజరాత్ వంటి రాష్ట్రాలు ప్రోత్సాహకాలు (భూమి, సబ్సిడీ) ఇస్తున్నాయి. అలాగే, మున్సిపల్ కార్పొరేషన్లు ఇప్పుడు నివాస, వాణిజ్య ప్రాజెక్టుల్లోనూ ఈవీ పార్కింగ్‌ను తప్పనిసరి చేస్తున్నాయి. దాంతో వాహనదారుల ఆందోళనలు కొంత వరకు తగ్గుతున్నాయి.ప్రైవేట్ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లు సైతం తమ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్నారు. ప్రభుత్వాలు, పలు సంస్థల భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నారు. అదే సమయంలో బీఈఈ, నీతి ఆయోగ్ వంటి జాతీయ సంస్థలు ఛార్జర్ స్టాండర్డైజేషన్, ఇంటర్‌ఆపరేబిలిటీపై పనిచేస్తున్నాయి. తద్వారా ఛార్జింగ్ ఎక్స్‌పీరియన్స్ సులభం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల బడ్జెట్‌లో ఈవీ బ్యాటరీలకు అవసరమైన 16 ఖనిజాలపై ప్రైమరీ కస్టమ్ సుంకాన్ని తొలగించింది. దాంతో ఖర్చులు మరింత తగ్గనున్నాయి. దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యం పెరుగనున్నది. నివేదిక ప్రకారం.. 2022 ఆర్థిక సంవత్సరంలో భారత్ 100 శాతం లిథియం అయాన్ సెల్ దిగుమతులపై ఆధారపడి ఉండగా.. 20227 నాటికి ఇది 20శాతానికి పడిపోయే అవకాశం ఉంది. ఎందుకంటే దేశంలో బ్యాటరీ తయారీలో పెద్ద పెట్టుబడులు పెడుతున్నారు. ప్రభుత్వ విధానాలు, సాంకేతిక పురోగతి, టెస్లా వంటి టాప్ కంపెనీల ప్రవేశంతో భారతదేశ ఈవీ మార్కెట్ వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలున్నాయి.











www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

బిజినెస్..

# ఐవోబీ వడ్డీరేట్ల తగ్గింపు

**చెన్నై,**

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్(ఐవోబీ) రుణగ్రహీతలకు శుభవార్తను అందించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని పది బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. తగ్గించిన రేట్లు వెంటనే అమలులోకి రానున్నట్లు బ్యాంక్ వెల్లడించింది.బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటును 8.25 శాతం నుంచి 8.15 శాతానికి దించిన సంస్థ..నెల రోజుల రుణాలపై ఎంసీఎల్ఆర్ 8.40 శాతానికి తగ్గించింది. అంతకుముందు ఇది 8.50 శాతంగా ఉన్నది. అలాగే మూడు, ఆరు, ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై పది బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో వడ్డీరేట్లు వరుసగా 8.55 శాతం, 8.80 శాతం, 9 శాతానికి దిగొచ్చాయి.



## రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ ను కలిసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:**

సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవను గురువారం కాజీపేటలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్పాయ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ లోని జాన్ పాక ఎల్ సి 63ఏ ను మూసి వేస్తూ రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మించాలని రైల్వే అధికారులు నిర్ణయించిన నేపథ్యంలో దాని ప్రక్క నుండి కుడా ఆధ్వర్యంలో ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తున్నందున రైల్వే అండర్ బ్రిడ్జ్ కు బదులు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్, కుడా చైర్మన్, వైస్ చైర్మన్ లు రైల్వే జీఎంకు కోరగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వీరి వెంట కుడా పిఓ అజిత్ రెడ్డి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ ఆర్టీసీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ తనిఖీలు చేసిన ట్రాఫిక్ పోలీసులు

**.వరంగల్, అక్షిత బ్యూరో:**




వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ఫాతిమా సెంటర్లో ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఆర్టీసీ మరియు స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారు తాగి ఉన్నారా లేదా అని పరీక్షించాలని, అలాగే ఆర్టీసీ యాజమాన్యం సైతం బస్సు డ్రైవర్లను కూడా తప్పనిసరిగా రోజువారి తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని. ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని. ముఖ్యంగా భారీ వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని. ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు మరియు ఆర్టీసీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఏసీపీ తెలిపారు. ఈ తనిఖీల్లో కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న తో పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్ వి. మురళి సస్పెండ్

### ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ సీతాలక్ష్మి.

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా మేళ్లచేర్వు మండలంలో ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల గురుకులంలో విద్యార్థులు నీళ్లు లేవని అధికారుల దృష్టికి తీసుకురాగా గురువారం ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ సీతాలక్ష్మి పరిశీలనకు వచ్చారు,ముందుగా పిల్లలతో గురుకులంలో జరుగుతున్న విషయాలను అడిగి తెలుసుకొని గురుకులంలో ఉన్న సమస్యలన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.గురుకుల భవనాన్ని పరిశీలించి గురుకులం ప్రైవేట్ భవనంలో ఉన్నందున భవన యజమాని అహ్మదును పిలిచి సెక్రటరీ మాట్లాడారు అన్ని మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు.విధులలో నిర్లక్ష్యం వహించినందున గురుకుల నిర్వహణ విద్యార్థుల నుండి వచ్చిన వివిధ ఆరోపణలపై గురుకుల ప్రిన్సిపల్ వి మురళిని సెక్రెటరీ సీతాలక్ష్మి సస్పెండ్ చేశారు.వైస్ ప్రిన్సిపల్ డి మధుకర్ కు తాత్కాలిక



ప్రిన్సిపల్ గా బాధ్యతలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం మిషన్ భగీరథ అధికారులు గురుకులం పరిశీలించి త్రాగునీటి కల్పనకు కావలసిన పైపులైన్లను అంచనా వేయగా పరిశీలించిన సెక్రటరీ రెండు లక్షల రూపాయలు మిషన్ భగీరథ నీటి కొరకు మంజూరు చేశారు.అనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ ఆటోల సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ రీజియన్ సమన్వయకర్త బలరాం,వైస్ ప్రిన్సిపల్ మురళీధర్,విజిలెన్స్ ఆఫీసర్ నటరాజ్ ,అకౌంట్ సెక్షన్ రవికుమార్,స్పోర్ట్స్ ఆఫీసర్ కాంతా రాజు,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములు కాపాడేదెవరు..?

### ప్రభుత్వ భూముల్లో ప్రవేట్ రోడ్లుకు అధికారులు సహకారం..

### తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు పత్రం అందజేత.ఆకుల సతీష్



**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధిలో బౌరంపేట్, సర్వేనెంబర్ 166/1,3 లావణ్య పట్టా భూమి నుంచి రెవెన్యూ అధికారుల నుంచి అనుమతుల్లేకుండా దాదాపు 5 ఎకరాల పైచిలుకలో ప్రవేట్ వెంచర్ 40 ఫీట్ల రోడ్డు నిర్మాణం జరుగుతున్న రెవెన్యూ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించడం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎంఆర్ఓ మరియు మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ%శీ%బరి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రవేటు వెంచర్ల కోసం అధికారులు రోడ్ల నిర్మాణానికి సహకరించడం బాధాకరమని ప్రజా అవసరాలకు ఇబ్బంది కలిగిస్తున్న మల్లంపేట నుండి బాచుపల్లి వారికి మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడానికి సహకరించరు గాని ప్రైవేట్ రోడ్లకు ఎలా సహకరిస్తారని నిలదీయడం జరిగింది మరియు ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రైవేట్ వెంచర్లైన రుద్ర/జేఎన్ఎస్ కన్స్ట్రక్షన్ కోసం.. దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సర్వే చేసి హద్దులు గుర్తించాలని ఎమ్మార్వో కి లెటర్ రాయడం, రెవెన్యూ అధికారులు సర్వే చేసి సహకరించడంతో ప్రభుత్వ సర్వే నెంబర్లు అయినా 166/1,3 నందు దాదాపు 5 ఎకరాల స్థలంలో కలెక్టర్ ఎన్ఓసి లేకుండానే వెంచర్ వారే రోడ్డు నిర్మాణ పనులు బౌన్సర్ చేస్తున్నారంటే మున్సిపల్ రెవెన్యూ అధికారుల సహకారం లేకుండా ఎలా జరుగుతుందని, అంతేకాకుండా సర్వేనెంబర్ 166/3 నందు ఫిబ్రవరిలో రైతులకి చిన్న నిర్మాణానికి నోటీస్ ఇచ్చి కూల్చి వేసిన ఎమ్మార్వో ఇంత పెద్ద రోడ్డు నిర్మాణం జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అంతేకాకుండా మల్లంపేట నుంచి బాచుపల్లి వరకు మరియు బౌరంపేట్ నుండి ప్రగతి నేర వారికి మాస్టర్ ప్లాన్ రోడ్డు ఉన్న దాని ఏర్పాటు చేయడానికి శ్రద్ధ చూపని కమిషనర్ ప్రవేటు వెంచర్ వారి కోసం ఎమ్మార్వో కి లెటర్ రాయడం అర్థమేంటని, అంతేకాకుండా అనుమతులు లేని ప్రభుత్వ భూమిలో నుంచి ప్రైవేట్ వెంచర్ రోడ్డు నిర్మాణానికి సి.ఎం.ఓ ఆఫీస్ నుంచి ఫోన్లో వచ్చాయని చెప్పుకోవడం విడ్డూరమని, నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు నిర్మాణ పనులకి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆఫీస్ వారు ఎలా సహకరిస్తారని? ఒకవైపు ముఖ్యమంత్రి ప్రభుత్వ భూములను కాపాడాలని హైడ్రా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటుంటే మరొకవైపు వెంచర్ రోడ్డు కోసం ఒక కాంగ్రెస్ నాయకుడు సీఎం ఆఫీస్ పేరు చెప్పి పనులు చేయడం విడ్డరంగా ఉందని, కావున తక్షణమే ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేని రోడ్డు నిర్మాణం పనులపై తక్షణమే నిలుపుదల చేయడమే కాకుండా రుద్ర మరియు జెఎన్ఎస్ కన్స్ట్రక్షన్ పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్న దుండిగల్ కమిషనర్ ఎంఆర్ ఓ పై శాఖ పరంగా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, రాజు, శ్రీనివాస్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు...



## ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలు లేకుండా చూసుకోవాలి.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,మిర్యాలగూడ అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ అడవిదేవులపల్లి మండల పరిధిలోని టెయిల్ పాండ్ ను సందర్శించి పరిశీలించడం జరిగింది.అనంతరం ఎంపీడీవో కార్యాలయంను సందర్శించి,సమస్త పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్లు విషయమై సమీక్ష నిర్వహించడం జరిగినది.తదుపరి వనమహొత్సవంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్క నాటడం జరిగినది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రాజ్ కుమార్,తహశీల్దార్ రాగ్యానాయక్,ఎంపీడీవో మాతంగి రమేష్,ఎంపీఓ ఎండి మోసిన్ బిన్ అహ్మద్, ఏపీవో సుర నాయక్,హౌసింగ్ ఏఈఈ శోభ, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తుఆటో బోల్తా మహిళ మృతి



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలంలో గల గురువన్నపేట స్టేజి సమీపంలో 17.07.2025 నాడు చాట్లపల్లి గ్రామస్తురాలైన భూమళ్ళ కనకవ్వ భర్త మల్లయ్య వయస్సు 50 సం, కూలీ పనుల నిమిత్తం చాట్లపల్లి నుండి కొమురవెల్లికి ఆటోలో వెళు తుండగా మార్గమధ్యంలో గురువన్నపేట స్టేజ్ పక్కన తపస్ పల్లి డ్యాం కాలువ దాటుతుండగా ఉదయం అందాజ 9 గంటల సమయంలో తాను వెళుతున్న ఆటోకి కుక్క అడ్డు రావడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఇట్టి ప్రమాదంలో భూమళ్ళ కనకవ్వ మరణించింది.మరియు ఆటోలో ప్రయాణిస్తున్న కొందరికి గాయాలైనవి.ఇట్టి విషయమై కొమురవెల్లి ఎస్ఐ రాజు గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా ఆషాడం బోనాల పండుగ

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**



ఆషాడ మాసం పురస్కరించుకొని రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో గ్రామస్తులందరూ పోచమ్మకు బోనాలు సమర్పించారు. డప్పు చప్పులతో పోతరాజుల విన్యాసాలు అలరించాయి. వర్షాలు సంభందించిన కురిసి పంటలు పంది సంతోషంగా ఉండాలని మొక్కుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఖమ్మం నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

-షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**




ఖమ్మం నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి గురువారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 37వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 175 లక్షలతో రైల్వే స్టేషన్ దగ్గర్లో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు.ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలు పెద్ద ఎత్తున నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను ప్రజలకు సౌకర్యవం తంగాను ఉంటుందన్నారు.రోడ్ల వెడల్పు తో ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు అధికారులు పాల్గొన్నారు.


## ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేసేది ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల డిసిసి క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్మురవి మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అందుబాటులో ఉండాలని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విన్యాసాలను చూసి ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారని, ఎమ్మెల్యే పల్లా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని, పల్లాకు పాలాభిషేకం బిఆర్ఎస్ నాయకులు ఎలా చేస్తారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలో సంక్షేమాలకు అభివృద్ధిలో ముందున్న రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తడక లింగం, లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ బూడిద కిష్టయ్య, మాజీ కౌన్సిలర్ ముస్త్రాల తార యాదగిరి, చేర్యాల టౌన్ యూత్ నాయకుడు నీలం సన్నీ, నాగపురి గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నమల్లు బాబు, చేర్యాల మండల మైనార్టీ సెల్ నాయకుడు కలీం పాషా, చేన్నమల్ల ఎల్లం, చెన్నమల్ల వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# బాహుబలి, మగధీర చిత్రాలు కాదు..


### ఆ మూవీనే నా కెరీర్‌లో బెస్ట్ చిత్రం అన్న రాజమౌళి

అగ్ర దర్శకుడు రాజమౌళి తీసిన చిత్రాలలో ఒక్కటంటే ఒక్క మూవీ కూడా బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్ కాలేదు. ఆయన తీసిన బాహుబలి చిత్రం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మూవీ తెలుగు సినిమా ఖ్యాతిని ఖండాంతరాలు దాటించింది. అయితే ఇంత ప్రభంజనం సృష్టించిన బాహుబలి ఫ్రాంచైజ్ చిత్రాలు కూడా తన కెరీర్‌లో బెస్ట్ చిత్రాలు కాదంటూ పెద్ద బాంబ్ పేల్చాడు జక్కన్న.ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకుడు గాలి జనార్దన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'జూనియర్'. ఈ సినిమా జూలై 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్ కు దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు.ఈవెంట్‌లో యాంకర్ సుమ అడిగిన ప్రశ్నలకు స్పందించిన రాజమౌళి, తన కెరీర్‌లో ఆయనకు అత్యంత ప్రీతిపాత్రమైన సినిమా 'ఈగ' అని చెప్పారు. షూటింగ్ సమయంలో 'స్టూడెంట్ నెం. 1' లొకేషన్స్‌కు వెళ్లినప్పుడు జూనియర్ ఎన్టీఆర్‌తో ఒక పాత ఫోటోను రీ క్రియేట్ చేసుకున్నట్టు పేర్కొన్నాడు. "సింహాద్రి తర్వాత మాస్ సినిమాలే తీయాలని అందరూ భావించారు. కానీ 'సై'తో ఆ అంచనాలన్నీ బ్రేక్ చేసి, యూత్‌ఫుల్ సినిమా తీసాం. నచ్చిన కథకు తగ్గట్టుగా సినిమాలు తీయొచ్చని అర్థమైంది అని తెలిపారు. ఇక సాయి కొర్రపాటి మొదట ఈ సినిమాని చిన్న సినిమాగా ప్రారంభించారు. కానీ కాస్టింగ్ చూస్తే %-% శ్రీలీల, జెనీలియా, రవిచంద్రన్.. ఇలా ఒక్కొక్కరు చేరుతూ సినిమా స్థాయి పెరిగింది.



# అన్నా అంటేనే ఉన్నానంటూనే..

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న 'కింగ్‌డమ్' చిత్రం ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ పీరియాడిక్ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించడంతో విజయ్ దేవరకొండ అభిమానులు హిట్ పక్కా అంటూ విశ్వాసంగా ఉన్నారు. విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రచార కార్యక్రమాల్ని మరింత ముమ్మరం చేశారు. బుధవారం 'అన్నా అంటేనే..' అనే రెండో గీతాన్ని విడుదల చేశారు. దీనిని అనిరుధ్ రవిచందర్ స్వరపరచడంతో పాటు ఆలపించారు. కృష్ణకాంత్ సాహిత్యాన్ని అందించారు. అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తూ హృదయానికి హత్తుకునేలా ఈ పాట సాగింది. ఇందులో విజయ్ దేవరకొండ, సత్యదేవ్ సోదరులుగా కనిపించారు. 'చిన్నతనమే ఏమైపోయే, నన్ను వదిలే నీదే చేయే, అంత కలలాగే కరిగే, అందమైన గూడే చెదిరే, కష్టమొచ్చినా ఇంకో వైపే..కంటిరెప్పలా కాసే కాపే..కొన్ని గుర్తులేవో మిగిలే, చిన్నిగుండె నాదే పగిలే, అన్నా అంటేనే ఉన్నానంటూనే చిన్నోడి కోసం నిలబడతావే..కలబడతావే..' అంటూ మనసును తాకే భావాలతో ఈ పాట సాగింది. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు.






# 'జూనియర్'కు మంచి టీమ్ కుదిరింది

పారిశ్రామికవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రజనీ కొర్రపాటి నిర్మాత. శ్రీలీల కథానాయికగా నటించింది. ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. దీనికి అగ్ర దర్శకుడు రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరై బిగ్ టికెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'నిర్మాత సాయిగారు ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు మంచి కథతో చిన్న సినిమా తీస్తున్నాడనుకున్నా. కానీ క్రమంగా పెద్ద సినిమాగా మారింది. అద్భుతమైన టెక్నీషియన్స్, ఆర్టిస్టులు కుదిరారు. ఈ రోజు సినిమా వెయ్యి స్క్రీన్స్‌లో విడుదలవుతుందంటే ఆడియెన్స్‌కు ఈ సినిమా మీద ఇంట్రెస్ట్ ఉందనే విషయం అర్థమవుతున్నది. ఇన్ని సంవత్సరాలైనా జెనీలియా అంతే అందం, ఆకర్షణతో కనిపించడం గ్రేట్. ఫ్యామిలీ, యూత్‌ఫుల్ కథతో 'జూనియర్' అందరిని మెప్పిస్తాడనే నమ్మకం ఉంది' అన్నారు. ఈ కార్యక్రమంలో జెనీలియా, దేవిశ్రీప్రసాద్, శ్రీలీల, నిర్మాత సాయి కొర్రపాటి తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెల వలదను కలువవు నువ్వు..

దక్షిణాదితో పాటు హిందీ చిత్రసీమలో కూడా భారీ విజయాలకు చిరునామాగా మారింది అగ్ర కథానాయిక రష్మిక మందన్న. గత మూడేళ్లుగా ఈ భామ తారాపథంలో దూసుకుపోతున్నది. రష్మిక మందన్న నటిస్తున్న తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. గీతా ఆర్ట్స్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మిస్తున్నారు. దీక్షిత్‌శెట్టి కథానాయకుడు. హృద్యమైన ప్రేమకథగా రూపొందిస్తున్న ఈ సినిమా నుంచి బుధవారం 'నదివే..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ పాటకు స్వరాల్ని అందించడంతో పాటు స్వయంగా ఆలపించారు. రాకేందుమౌళి గీత రచన చేశారు. ' 'నదివే నువ్వు నదివే, నీ మార్పే రానుంది వినవే, నదివే నువ్వు నదివే, నీకే నువ్వియ్యాలి విలువే, సిలువ బరువేమోయక, సులువు భవితే లేదుగా, వెన్నెల వలదను కలువవు నువ్వు కావా, కాలేవా..' అంటూ హృద్యమైన భావాలతో సాగిందీ పాట. ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుందని, త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సమర్పణ: అల్లు అరవింద్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, రచన-దర్శకత్వం: రాహుల్ రవీంద్రన్.






# తల్లయిన కియారా అద్వాణీ

ప్రముఖ కథానాయిక కియారా అద్వాణీ తల్లయ్యారు. బుధవారం ముంబయిలోని రిలయన్స్ ఆసుపత్రిలో ఆమె పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు కొద్ది మాసాల క్రితం కియారా అద్వాణీ, నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతు లు ప్రకటించారు.'షేర్షా' (2021) సినిమాలో ఈ జంట తొలిసారి కలిసి నటించారు. అప్పుడే వీరి మధ్య ప్రేమ చిగురించింది. 2023 ఫిబ్రవరి 7న రాజస్థాన్‌లో వారిద్దరు వివాహబంధంలోకి అడుగుపెట్టారు. 'భరత్ అనే నేను' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన కియారా అద్వాణీ ఆ తర్వాత 'వినయ విధేయ రామా' 'గేమ్ ఛేంజర్' చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం ఆమె కథానాయికగా నటిస్తున్న 'వార్-2' ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకురానుంది.

# ప్రేమలో రెండోసారి

రమణ సాకే నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం 'ప్రేమలో రెండోసారి'. సత్య మార్క దర్శకుడు. ఇటీవల ఫస్ట్‌లుక్‌ని నిర్మాత సి.కల్యాణ్ ఆవిష్కరించారు.ట్రెండ్‌కి తగ్గట్టు దర్శకుడు సత్య మార్క ఈ చిత్రాన్ని తెరకెక్కించారని నిర్మాత, కథానాయకుడు రమణ సాకే తెలిపారు. వనిత గౌడ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో జబర్దస్త్ శ్రీను, బాబీ, దుర్గారావు, జబర్దస్త్ ఫణి, రాణి, తదితరులు ఇతర పాత్రధారులు. సాకే నీరజ లక్ష్మి ఈ చిత్రానికి మరో నిర్మాత.



## స్వచ్ఛ సర్వేక్షన్‌లో మిర్యాలగూడ అధమం



**మిర్యాలగూడ జూలై 17 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ప్రథమ శ్రేణి మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ లో అధమ ర్యాంకు సాధించి చాల వెనుకబడిపోయింది. మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షన్ లో జాతీయ స్థాయిలో 417వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 69వ ర్యాంకు పొందినది. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతి ఏటా స్థానిక సంస్థలలో పరిసరాల పరిశుభ్రత సంపూర్ణంగా సాధించేందుకు ర్యాంకులు ప్రకటించడం అగ్రస్థానంలో మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలకు ర్యాంకులు ప్రకటించడం, అగ్రస్థానంలో ఉంటే ప్రోత్సాహకాలు ఇవ్వడం జరుగుతుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో డోర్ టు డోర్ చెత్తా చెదారం సేకరించడంలో 47 శాతం, తడి పొడి చెత్త వేరు చేయడంలో 35 శాతం, చెత్తా ఉత్పత్తి, ప్రాసెసింగ్ లో 100 శాతం పని తీరు కనబర్చినట్టు నివేదికలో పేర్కొన్నారు. గ్రేడ్ ఒన్ మున్సిపాలిటీలో రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు సరిపోను ఉన్నప్పటికీ ర్యాంకు సాధించలేక పోయారని పలువురు అంటున్నారు.

## ప్రజా కళాకారుడు పల్లె నర్సింహా ను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే.

**౹౹దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**



పడమటిపల్లి గ్రామానికి చెందిన పల్లె నర్సింహా కి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులుగా నియమించిన సందర్భంగా దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పల్లె నర్సింహను శాలువాతో సత్కరించి,అభినందనలు తెలిపారు నీరు పేద కుటుంబానికి చెందిన పల్లె నర్సింహా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఊరూరున జరిగే సమావేశాలు భహిరంగ సభలలో ,రాష్ట్ర స్థాయిలో పల్లె నర్సింహా పాట ఒక ప్రత్యేకత ఉందని కళారంగం సమస్యల పరిష్కారం కోసం , సమాజ మార్పుకోసం నిరంతరం పాటలు పాడుతూ ప్రజలను చైతన్యం చేయాలని ఎమ్మెల్యే కోరారు.పల్లె నర్సింహా మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువతను చైతన్య పరచడానికి నా వంతుగా కృషి చేస్తానని అన్నారు సలహా మండలి సభ్యులుగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే బాలు నాయక్ కి సిపిఐ నాయకులకి ప్రజా సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఈనెల 25న జరిగే బంద్ ను విజయవంతం చేయాలి

### జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**



చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటే ఏకైక లక్ష్యంగా ఈనెల 25వ తేదీన చేర్యాల జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపును విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు దాదాపు 9 సంవత్సరాల క్రితం చేర్యాల ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు యువజన సంఘాలు రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు కలిసికట్టుగా ఏకమై జేఏసీగా ఏర్పడి గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎంత ఒత్తిడి తీసుకొచ్చినా కూడా ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్ష నీరుగారిపోయిందని, గత ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాటి పిసిసి అధ్యక్ష హోదాలో జనగామ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదే విశ్వాసంతోటి ఈ ప్రాంతంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ఏర్పడిన జేఏసీ ప్రభుత్వ పెద్దలకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, దురదృష్టవశాత్తు ప్రభుత్వం వైపు నుండి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. అనివార్యమైనటువంటి పరిస్థితుల్లోనే జేఏసీ ప్రజాక్షేత్రంలోకి రావాల్సిన పరిస్థితి వచ్చిందని, అందులో భాగంగానే ఈనెల 25వ తేదీన చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి, ధూల్మిట్ట అన్ని మండలాల్లో ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, జర్నలిస్టు పెండ్యాల రాజు, పోలోజు వెంకటాద్రి , పిల్లి చంద్రం, బండ సాయిలు, ఈరి భూమయ్య, రామగల్ల నరేష్, జంగిలి యదగిరి, సిద్ధిరాం భద్రయ్య, మ్యక లింగం, పుల్ల కుమార్, పుల్ల ఆంజనేయులు, కర్రే నర్సిరెడ్డి, బింగి రాజు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**అక్షిత ప్రతినిధి,చౌటుప్పల్:**



చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గ్రామానికి చెందిన బుసిగంపల సురేష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. తనతోపాటు చదువుకున్న పదో తరగతి 2005-06బ్యాచ్ కి చెందిన విద్యార్థులు విషయం తెలుసుకున్నారు. మృతి చెందిన స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. స్నేహితుని కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సురేష్ భార్యా, పిల్లలకు రూ.33,500ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి స్నేహితులు పాల్గొన్నారు.

# అంచెలంచెలుగా ఎదిగిన అక్షిత

### భవిష్యత్‌లో మరింత ముందుకు

### జర్నలిజం విలువలకు నిలువెత్తు నిదర్శనం అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయకుమార్



**వరంగల్, అక్షిత బ్యూరో :**

ఇంతింతై వటుడింతై అన్న చందంగా అక్షిత అంచెలంచెలుగా ఎదుగుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయకుమార్ అన్నారు. గురువారం స్థానికంగా అక్షిత తెలుగు జాతీయ దిన పత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ డా. పాలడుగు సురేందర్ ఆధ్వర్యంలో అక్షిత సంబరాలు జరిగాయి. దశాబ్దాంన్నర కాలంగా పత్రికను ప్రధాన స్రవంతి కల్గిన పత్రికలకు ధీటుగా సీనియర్ జర్నలిస్ట్ దాస్ మాతంగి సారథ్యంలో అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక స్థాపించి 15 ఏళ్లుగా నిరవధికంగా ప్రచురిస్తుండడంతోనే మీడియం పత్రికల్లో చేరిందన్నారు. కొలది కాలంలోనే మరింత ముందుకు సాగి ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల సరసనకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ స్థాయికి చేరుకోవడానికి యాజమాన్యంకు తోడు జర్నలిస్టుల విశ్రాంత కృషి తోడ్పాటు అభినందనీయమన్నారు. అహర్నిశలు కృషిచేసి అనేకమంది కొత్త జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తూ జర్నలిజం విలువలకు అక్షర దర్పణం పడుతుందన్నారు. తొలుత 4 పేజీలతో అడిగిడి 4 నుంచి 8 పేజీలు, ఎనిమిది నుంచి 16 పేజీలతో టాబ్లాయిడ్ కూడా ఇస్తుండడం తద్వారా రాష్ట్రంలోని నలుమూలల వార్తలు నికార్సుగా క్రైమ్, పొలిటికల్, స్పోర్ట్స్, సినిమా, పర్యావరణం, సంక్షేమం, పొలిటికల్, మహిళా చైతన్యం, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, స్థానిక సంస్థల పాలన, అక్రమ నిర్మాణాలు, అన్యాయాల పైన అక్షర యుద్ధం సాగిస్తూ ఇలా అన్ని రంగాల్లో ప్రజల గొంతుకై ప్రజల సంక్షేమం కోసం పేద ప్రజల చైతన్యానికి అక్షర యజ్ఞం సాగిస్తూ, గొంతు లేని వారి గొంతుకై ముందుకు సాగుతున్న గొప్ప పత్రిక అక్షిత అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయకుమార్ అన్నారు. భవిష్యత్తులో ప్రధాన పత్రిక స్రవంతిలో చేరి అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక ఇంకా గొప్ప స్థానాన్ని అధిరోహించాలని కోరుకుంటున్నట్లు పలు సంఘాల నాయకులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ డాక్టర్ పాలడుగుల సురేందర్, వివిధ పత్రికల ప్రతినిధులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏఐ ఆధారిత ఆవిష్కరణలతో గ్లోబల్ క్రియేటివ్ ఎకానమీ

### సమాచార ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు

### వేవెక్స్ స్టార్టప్ యాక్సిలరేటర్ వేదికగా కళా సేతు, భాషా సేతు పోటీలకు రండి

### దేశంలోని ప్రముఖ ఏఐ అంకుర సంస్థలకు జాజు ఆహ్వానం





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా ప్రతి భాషలో ప్రతి ఒక్కరికీ సమగ్ర సమాచారాన్నిఅందించడానికి భాషాపరమైన అంతరాలను తగ్గించే ఏఐ-ఆధారిత పరిష్కారాలను అమలు చేసే దిశగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటోంది. దేశవ్యాప్తంగా ఏఐ/ఎమ్ఎల్-ఆధారిత సాంకేతిక పరిష్కారాల కోసం కృషిచేస్తున్న ఇంక్యుబేటర్లు, అంకుర సంస్థలతో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఈరోజు హైదరాబాద్‌లోని టి-హబ్ లో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో టి-హబ్ సీఈఓతో పాటు, టి-హబ్‌లో వివిధ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్న అంకుర సంస్థలు, ఐఐటీ హైదరాబాద్, ఎన్ఐటీల ఎక్సలెన్స్ సెంటర్ల ప్రతినిధులు, ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో క్రియాశీల ఆవిష్కరణ విభాగాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజు మాట్లాడుతూ.. దేశంలోని క్రియేటివ్ ఎకానమీని ప్రోత్సహించాలనే గౌరవ ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవెక్స్ స్టార్టప్ యాక్సిలరేటర్ వేదికను ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్తుకు సన్నద్ధంగా ఉండే అత్యాధునిక డిజిటల్ వ్యవస్థ నిర్మాణంలో కీలకమైన 'కళా సేతు', 'భాషా సేతు' పోటీలను ఈ వేదిక ద్వారా ప్రారంభించామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని.. దేశంలోని భాషాపరమైన, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే పరిష్కారాలను దేశీయంగాను, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగాను అభివృద్ధి చేయాలని ప్రముఖ ఏఐ అంకుర సంస్థలను జాజు ఆహ్వానించారు. https://wavex.wavesbazaar.com లోని వేవెక్స్ పోర్టల్ ద్వారా 'కళా సేతు', 'భాషా సేతు' పోటీల కోసం అంకురసంస్థలు నమోదు చేసుకుని, దరఖాస్తు చేసుకోవచ్చు. పోటీలకు సంబంధించిన సాంకేతిక, ఇతర వివరాలు వేవెక్స్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి.. ఎంపికైన బృందాలు తమ పరిష్కారాలను న్యూఢిల్లీలో జాతీయ స్థాయి జ్యూరీ ఎదుట ప్రదర్శించాల్సి ఉంటుంది. పోటీల్లో విజేతగా నిలిచిన అంకుర సంస్థ తమ పరిష్కారాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి అనువుగా ఎంఓయూ అందజేస్తారు. అలాగే .. ప్రయోగాత్మక దశలో ఏఐఆర్, డీడీ, పీఐబీల సహకారంతో పాటు వేవ్ఎక్స్ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫామ్ కింద ఇంక్యుబేషన్ అవకాశాలు లభిస్తాయి. వేవ్స్ కార్యక్రమంలో భాగంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవెక్స్ పేరుతో స్టార్టప్ యాక్సిలరేటర్ విభాగాన్ని ప్రారంభించింది. ఇది మీడియా, వినోదం, భాషా సాంకేతికత రంగాల్లో ఆవిష్కరణలను పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తుంది. గత మే నెలలో ముంబయిలో నిర్వహించిన వేవ్స్ సదస్సులో భాగంగా.. ప్రభుత్వ సంస్థలు, పెట్టుబడిదారులు, పరిశ్రమ ప్రముఖులతో ప్రత్యక్షంగా సంభాషించేందుకు వీలు కల్పించడం ద్వారా 30కి పైగా సమర్థ అంకుర సంస్థలకు నిధులు పొందే అవకాశాలను వేవెక్స్ కల్పించింది. హ్యాకథాన్‌లు, ఇంక్యుబేషన్, మెంటార్‌షిప్, జాతీయ స్థాయి వేదికలతో కలిసిపనిచేయడం వంటి కార్యకలాపాల ద్వారా వేవెక్స్ విప్లవాత్మక ఆవిష్కరణలకు సహకారం అందిస్తోంది.

## భూమిని లాక్కుంటున్నారు.. న్యాయం చేయండి

### పురుగుల మందు డబ్బా, పెట్రోల్ బాటిల్లతో దళిత కుటుంబం సబ్ కలెక్టరేట్ ముందు ఆందోళన

**మిర్యాలగూడ, జులై 17 అక్షిత ప్రతినిధి :**

ఓ బ్యాంకు ఉద్యోగి అధికారుల అండతో తమ భూమిని ఆక్రమిస్తున్నాడంటూ అడవిదేవులపల్లి మండలం మొలకచర్ల గ్రామానికి చెందిన దళితులు దైద శ్రీనివాస్, దైద రమణ మరికొందరు కుటుంబ సభ్యులతో కలిసి మిర్యాలగూడ పట్టణం సబ్ కలెక్టరేట్ గేట్ ముందు పురుగుమందుల డబ్బాలు, పెట్రోల్ బాటిల్ తో న్యాయం చేయాలంటూ బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 158/153లోని ప్రభుత్వ భూమిలో ఏళ్ల తరబడి తాము కబ్జాలోఉన్నామని, భూమిపై గతంలో వైయస్ రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్న సమయంలో తమకు పట్టాలు కూడా వచ్చాయన్నారు. కాగా తమ పక్కన ఉన్న భూమిని కొనుగోలు చేసిన బ్యాంకు ఉద్యోగి రామకోటి తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ రాత్రి వేళల్లో యంత్రాల సహాయంతో పొలం సరిహద్దులు చెరిపేస్తూ కబ్జా చేస్తున్నాడు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అడవిదేవులపల్లి తహసిల్దార్ కబ్జాదారునికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సర్వే చేసి రామకోటికి అనుకూలంగా రిపోర్ట్ ఇస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సబ్ కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం గేటు ముందు బైఠాయించడంతో సమాచారం అందుకున్న ఎఎస్ఐ బిక్షం, పోలీసులు, మిర్యాలగూడ తహసీల్దార్ సురేష్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్, సీనియర్ అసిస్టెంట్ మతీన్ లు ఆందోళనకారులతో మాట్లాడి, న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.




## పిడుగులతో జోరు వర్షం

**మిర్యాలగూడ, జూలై 17 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాలలో గురువారం రాత్రి ఉరుములు, మెరుపులు, పిడుగుతో భారీ వర్షం కురిసింది. సాయంత్రం 6:20 గంటలకు ఈదురుగాలులతో మొదలైన వర్షం సుమారు 40 నిమిషాలు కురిసింది. అనంతరం చిరుజల్లులు రాత్రి పదింటి వరకు కొనసాగాయి. వేసవి కాలం గడిచిన అనంతరం గత జూన్, జూలై మాసాలు ఎండకాలాన్ని తలపించాయి. భారీ వర్షం ప్రజలు, రైతులు ఊరట చెందారు. సుమారు 30 మిల్లీ మీటర్ల మేర వర్షం కురిసి ఉంటుందని అంచనా.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**చౌటుప్పల్,అక్షిత ప్రతినిధి:**



చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గ్రామానికి చెందిన బుసిగంపల సురేష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. తనతోపాటు చదువుకున్న పదో తరగతి 2005-06బ్యాచ్ కి చెందిన విద్యార్థులు విషయం తెలుసుకున్నారు. మృతి చెందిన స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. స్నేహితుని కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సురేష్ భార్యా, పిల్లలకు రూ.33,500ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి స్నేహితులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 18 జూలై 2025 పేజీలు : 8

విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేందుకు కృషి చేయాలి.



వార్త 8లో

## ఇందిరమ్మ ఇండ్లలో పారదర్శకత ఉండాలి

- ఆరోపణలకు తావివ్వొద్దు
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో జిల్లా స్థాయి మొదలుకొని గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.



వార్త 2లో



## పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలి

వార్త 8లో



## భారత రాజ్యాంగం చాలా గొప్పది

వార్త 2లో



## రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏనుగు నరసింహారెడ్డి

మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :

మహబూబ్ నగర్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా ఏనుగు నరసింహా రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.నూతన రెవెన్యూ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని మర్యాద పూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు,సెక్షన్ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు.

## కేటీఆర్ రీకాల్ కాదు.. కాంగ్రెస్ సర్కారు రీఎలక్ట్

- రాజకీయాల్లో పరుష పదజాలానికి బ్రాండ్ అంబాసిడర్లు
- రూ.42వేల కోట్ల పెండింగ్ బిల్లులు ఎగ్గొట్టిండ్రు
- రూ.7 లక్షల కోట్ల అప్పు వదిలేసిపోయిండ్రు
- అందిన కాడికి అమ్ముకుని పరారయిర్రు
- బీఆర్ఎస్ దోచుకున్న డబ్బు రికవరీ చేయ్యాలి
- ఒక్క లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చ పెట్టించే బాధ్యత నాది.. చర్చించుకుందాం.. నిజాలు చెబుదాం
- నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి



వార్త 8లో



## గాలిబ్ నాలుగో వర్ధంతి సందర్భంగా వృద్ధ ఆశ్రమంలో అన్నదానం

వార్త 2లో

# ఇందిరమ్మ ఇండ్లలో పారదర్శకత ఉండాలి

## ఆరోపణలకు తావివ్వొద్దు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో జిల్లా స్థాయి మొదలుకొని గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గ్రౌండింగ్ మొదలుకొని ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పూర్తి పారదర్శకత ప్రదర్శించాలని చెప్పారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, దామరచర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎంపీడీవో, తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారి , గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిలలో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు వారి ఇంటి



నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందని, ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి ,డిసిఓ పత్యా నాయక్, తహసిల్దార్ జావహార్ లాల్, ఎంపీడీవో, గృహ నిర్మాణ ఏఏ లు తదితరులు ఉన్నారు.

# హోంగార్డు కుటుంబానికి 38 లక్షల ప్రమాద బీమా సొమ్ము చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించిన ఖమ్మం యూనిట్ నేలకొండపల్లి కి చెందిన హోంగార్డు గంటా నరేష్ కుమార్ కుటుంబానికి యాక్సెస్ బ్యాంక్ సాలరీ అకౌంట్‌తో వచ్చే ప్రయోజనాలు మరియు ప్రమాద బీమా సొమ్ము 38 లక్షల రూపాయల చెక్కును ఆయన భార్య నాగరాణికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్ ఆర్ ఐ సురేష్ హోంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బంక శ్రీను ఈ వెంకటేశ్వర్లు డి రవిబాబు సిహెచ్ నాగరాజు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్య అర్చక సమైక్య ఏకగ్రీవ ఎన్నిక.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శఠగోపం శ్రీనివాసచార్యులు

**వనపర్తి,అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్య హైదరాబాద్ జరిగిన సమావేశంలో రాష్ట్ర కమీటీని ప్రకటించడం కోసం రాష్ట్ర అధ్యక్షులు పెరంబుదూరు శ్రీకాంత్ స్వామి,జె ఎస్ సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్ర శర్మ సమక్షంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాసి శఠగోపం శ్రీనివాసచార్యులు, రాష్ట్ర ముఖ్య సలహాదారుగా మడపతి బుచ్చి లింగం సమన్వయకర్తగా బాలకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా సాయి రాఘవేంద్ర శర్మ, వనపర్తి జిల్లా అధ్యక్షులుగా మున్ననూరు వెంకటయ్య చారి, గద్వాల జిల్లా అధ్యక్షులుగా తిరునగరి నరేంద్ర చార్యులు, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులుగా దుర్గి శ్రీకాంత్ శర్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అనంతరం వివిధ జిల్లా అధ్యక్షులు ఆయ ఆయా నియోజకవర్గాలు, మండలాలలో కమీటీలను వేయాలని తీర్మానించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల నిర్వహణలో భాగంగా ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం యొక్క బాధ్యతతో వారి ఆర్థిక ఇతరత్రా సౌకర్యాలు కల్పించడం కోసం ప్రతి గ్రామం నుండి సభ్యులు కావాలని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య సలహాదారు మడపతి బుచ్చిలింగం కోరారు.



# భారత రాజ్యాంగం చాలా గొప్పది

## ఎంఎల్ఏ బిఎల్ఆర్

**మిర్యాలగూడ, జూలై 1 7 అక్షిత ప్రతినిధి :**

ప్రపంచ రాజ్యాంగాల్లో అత్యంత గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగమని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు.గురువారం స్థానిక ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం తెలుగు పుస్తక ప్రతిని అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తాయన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలు ఇప్పటికీ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా వున్నదని చెప్పారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను ప్రతి ఒక్కరూ చదవి అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం నల్గొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు సిద్దు నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, దాస్యనాయక్, బాలోజి నాయక్ పాల్గొన్నారు.

# గాలిబ్ నాలుగో వర్ధంతి సందర్భంగా వృద్ధ ఆశ్రమంలో అన్నదానం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు షేక్ గాలిబ్ నాలుగో వర్ధంతి సందర్భంగా స్థానిక కరుణగిరిలోని వృద్ధ అనాధ మహిళలకు అన్నదానం చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా పాల్గొని దూదేకుల హక్కుల కోసం పోరాడ్తామని చెప్పారు. ప్రధాన కార్యదర్శి రహీమ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానీ బేగం మహిళా ఉపాధ్యక్షురాలు సకినాబీ జిల్లా అధ్యక్షులు రహీం పాషా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సొందు లాలు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దు పాషా ఖమ్మం నగర అధ్యక్షుడు రసూల్ నగర ప్రధాన కార్యదర్శి సైదా హుస్సేన్ సీనియర్ నాయకులు సైదులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాసీం ఫరీదు సాయిబు హుస్సేన్ దుర్గాభాష మౌలానా ఖాదర్ మస్తాన్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యకూబ్‌కు ఘన నివాళులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ల కమిషన్ వ్యాపారి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ లతీఫ్ తండ్రి యాకూబ్ దశదిన కర్మ ఖమ్మం కిరాణం అండ్ జాకీర్ మర్చంట్ లో నిర్వహించగా రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారగర్ల హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ ఆత్మ కమిటీ చైర్మన్ చిన్న వెంకటేశ్వర్లు రెంటల ప్రసాద్ సింగు రాజయ్య ఎండి అశ్రీఫ్ భాణాల లక్ష్మణ్ బొమ్మ ఉదయ్ తదితరులు హాజరై యకూబ్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.



# మహిళలకు ఆర్థిక స్వావలంభన

## ఆర్థికంగా...ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## దేవరకద్ర ఎంఎల్ఏ మధు సూదన్ రెడ్డి

**దేవరకద్ర, అక్షిత ప్రతినిధి :**





మహిళా సంఘాలను బలోపేతం చేసి ఆర్థికంగా, ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీనివాస పంక్షన్ హాల్ లో దేవరకద్ర, సి.సి.కుంట, కౌకుంట్ల , అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ ఆరుమండలాలకు చెందిన మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య ,మహిళా సంఘాల సభ్యులతో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు.దేశ ప్రధానిగా పని చేసిన ఉక్కు మహిళా ఇందిరా గాంధీ మహిళలకు ఆదర్శం అన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో భూ సంస్కరణలు, బ్యాంకులు జాతీయీకరణతో పాటు గరిబీ హటావో నినాదంతో ఎన్నో పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇందిరా గాంధీ ఆదర్శాల కనుగుణంగా ప్రజా ప్రభుత్వం మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతుందని అన్నారు. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు మహిళల పేరు మీద ఇంటి మంజూరు చేసినట్లు తెలిపారు.గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.అర్.ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది. ఉచిత బస్ ప్రయాణమే కాకుండా. మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చి వారిని, ఆ బస్సులకు ఓనర్లుగా చేసి మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాం. జిల్లాలో సి.సి.కుంట , అడ్డా కుల, భూత్పూర్ మండలాల మహిళలకు బస్సులు కొనుగోలు చేసి ఆర్.టి.సి.కి అద్దెకు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం తీసుకుంటున్న చర్యల వల్ల పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు కుట్టే కాంట్రాక్ట్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశు వుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించాం. వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పించి, రుణాలను మహిళా సంఘాలకు అందిస్తున్నట్లు తెలిపారు.మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులు విక్రయించేందుకు హైద్రాబాద్ శిల్పారామంలో 3 ఎకరాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.అంతేకాక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని... మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నాం.. మహిళలు వంటగదికే పరిమితం కాకుండారాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నం. పెద్దపెద్ద కార్పొరేట్లకే పరిమితమైన పరిమితం అయిన సోలార్ విద్యుత్ ప్లాంట్లను మహిళా సంఘాలకు అప్పగించాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దన్నగా ఉంటూ అండగా ఉంటూ ప్రజా పాలన అందిస్తున్నారు. ఈ ఐదేళ్ల పాలనలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. 10 సంవత్సరాలు పరిపాలించిన బిఅర్ఎస్.మహిళా సంఘాలను పట్టించుకోలేదని అన్నారు. 200 యూనిట్ లు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా కరెంట్ అంద చేస్తున్నట్లు, దేవరకద్ర నియోజకవర్గంలో 63 వేల కుటుంబాలకు గాను 43 వేల కుటుంబాలకు ఒక కోటి 26 లక్షలు బిల్లు ప్రభుత్వం భరించి ఉచితంగా 200 యూనిట్ ల వరకు అంద చేసినట్లు తెలిపారు ప్రజా ప్రభుత్వం మనందరిది అన్నారు. అంతేకాక ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 కే సిలిండర్, 10 లక్షల, ఆరోగ్యశ్రీ రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం, తెలంగాణ మహిళలు..మహిళ సాధికారతలో దేశానికి ఆదర్శంగా నిలవాలి, ఇతర రాష్ట్రాలన్నీ మన రాష్ట్రం నుంచి ప్రేరణ పొందేలా రూపొందిస్తున్న ప్రభుత్వ పథకాలను మహిళా సంఘాలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి అన్నారు. విధ్య, వైద్యంకు ప్రాధాన్యత మిస్తున్నట్లు, దేవరకద్ర నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని, నియోజకవర్గంలో అనేక కొత్త ఆసుపత్రుల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. సంవత్సరం లోగా దేవరకద్ర నియోజకవర్గంలో ఆసుపత్రులలో అన్ని వసతులు కల్పించి వైద్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. దేవరకద్రలో డిగ్రీ కాలేజి తీసుకు వచ్చినట్లు, త్వరలో భవనం నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కలశాల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో 200 కోట్ల రూ.లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ మంజూరు చేసి నిర్మాణం జరుగు తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిలి మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఇటీవలే అధ్యక్ష, కార్యదర్శులు ,కార్యవర్గం ఎన్నిక పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు చురుగ్గా పని చేయాలని అన్నారు. కుటుంబం బాగుతో పాటు,ఊరు, మండలం, నియోజకవర్గం బాగు,అభివృద్ధి లో భాగస్వామ్యులు కావాలని అన్నారు.మహిళా శక్తి ద్వారా గత సంవత్సరం నుండి మహిళా శక్తి క్యాంటీన్ లు, బ్యాంక్ లింకేజి, స్త్రీ నిధి రుణం,పౌల్ట్రీ ఫాం, సోలార్ పవర్ ప్లాంట్ లు, గోదాంలు నిర్వహణ, పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేసి వారి ఆర్థిక వృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలు,సబ్ సెంటర్ ఆసుపత్రులు, పాఠశాలల్లో కూడా మహిళా సంఘాలు బాగా నిర్వహించేలా చూడాలని అన్నారు. మహిళలు అనుకుంటే చేయ లేనిది ఏది లేదని,జిల్లాను మహిళా శక్తి కార్యక్రమంలో ముందు వరుసలో ఉంచాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌లి మాట్లాడుతూ మహిళా సంఘాలు బ్యాంక్ లింకేజి రుణాలు తీసుకుని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తదనంతరం మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీకి ఇచ్చిన మూడు అద్దె బస్సుల గాను వచ్చిన ఆదాయం మూడు మండల మహిళా సమా ఖ్యలకు 2,08,404 రూ.లు, చెక్ ను,2487 సంఘాలకు వడ్డి లేని రుణాలు 2,78,28,795 రూ. ల చెక్ ను,బ్యాంక్ లింకేజి కింద 25.50 కోట్ల రూ.ల చెక్ ను, లోన్ భీమా కింద 31 మంది సభ్యులకు 18,09,047 రూ లు చెక్కును స్వయం సహాయక మహిళ సంఘాలకు అంద చేశారు కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ విజయ గాథలు తెలిపారు తొలుత కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ పాటలతో అలరించారు. ఈ సమావేశం లో డీఆర్డీఓ నర్సింహులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా సహకార అధికారి శంకరాచారి,మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి. ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి



**వరంగల్, అక్షిత బ్యూరో :**

పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకి పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విమర్శించినారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద విదేశాలకు పంపే ఎస్సీ విద్యార్థుల సంఖ్యను 210 నుండి 500 కి పెంచటాన్ని ఆహ్వానిస్తున్నాం కానీ పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300 నుండి 800 కి పెంచే ప్రతిపాదిత ఫైల్ సీఎం ఓ లో ఆమోదం కోసం పది నెలలుగా ఎదురుచూస్తున్నా ఆ ఫైల్ పై ముఖ్యమంత్రి సంతకం పెట్టకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు. అంబేద్కర్ విద్యానిధిలో ఒక యూనిట్ కి ఒకటిన్నర మంది విద్యార్థులు పోటీ పడుతుంటే పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం కింద ఒక యూనిట్ కి 20 మంది పోటీ పడుతున్నారు కాబట్టి లబ్ధిదారుల సంఖ్యను పెంచకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అభిప్రాయపడినారు. బీసీలకు బడ్జెట్ లో 20 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించకుండా బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా ముఖ్యమంత్రి బీసీలను మోసం చేస్తూ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్ ఎర్రబొజ్జు రమేష్ చిన్నాల యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించడంతో విద్యార్థుల్లో ఆనందం.... కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్...

**కొండపాక అక్షిత ప్రతినిధి :**

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం జప్తినాచారం గ్రామానికి చదువుకునే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి దృష్టికి స్థానిక నాయకులు వడ్ల కొండ రవీందర్ గౌడ్ తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి గారు వెంటనే జప్తినాచారం గ్రామానికి బస్సు పంపించాలని ఆదేశించారు. మంత్రి గారి ఆదేశాలతో బస్సు వచ్చినందుకు గ్రామ ప్రజల తరుపున మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేశారువిద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వం యొక్క లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కూమర్ అన్నారు. గురువారం సిద్దిపేట బస్ డిపో మేనేజర్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ఆర్టీసీ బస్సును ప్రారంభించి బస్సు లో ప్రయాణించారు,.ఈ కార్యక్రమంలొ గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ పబ్బోజు వీరబ్రహ్మాం , ఐ ఎన్ టి యు సి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్,డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రుల మల్లేశం, సిద్దిపేట జిల్లా ఎస్ ఎం గారు,ఇందిరమ్మా కమిటీ సభ్యులు కిషన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు గ్రామ ప్రజలు, స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఖమ్మం నగర కూరగాయల మార్కెట్ రిటైల్ వ్యాపారస్తుల ఆత్మీయ సమ్మేళనం





**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం కూరగాయల మార్కెట్ లో రిటైల్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు ఐఎన్ టీయుసి నగర ఉపాధ్యక్షులు ఎం.డి ఫజల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ఐఎన్ టీయుసి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షత వహరించారు ముఖ్య అతిథులుగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ యర్రగర్ల హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ ఐఎన్ టీయుసి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి కమర్తపు మురళి అష్రీఫ్ మొహమూద్ కార్పొరేటర్ రాపర్తి శరత్ బాణాల లక్ష్మణ్ ఆటో యూనియన్ జిల్లా నాయకులు పాల్వంచ కృష్ణ వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ ఆంజనేయులు మిషన్ భగీరథ కార్మికుల సంఘం అధ్యక్షులు తలారి రాములు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులకు గజమాలతో సన్మానం చేసి ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ సమస్యలు వారికి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన మార్కెట్ కమిటీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడలోని ప్రభుత్వ 30 పడకల దవాఖానాను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ పరిశీలించారు. ఓపి రిజిస్టర్లు పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు, గైనకాలజిస్ట్ పద్మావతి లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు, ఆసుపత్రిని పరిశీలనకు వచ్చిన ప్రతిసారి గైనకాలజిస్ట్ విధులలో కనిపించడం లేదని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ దశరథ ను నివేదిక సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఔషధాల స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు, అన్ని రకాల పేషెంట్లకు మందులు అందుతున్నాయా





అడిగి తెలుసుకున్నారు, అనంతరం ప్రసూతి గదిలో సాధారణ ప్రసవాలు ఎన్ని జరిగాయి డ్యూటీ డాక్టర్ను వైష్ణవిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ సాధారణ ప్రసవం అయిన రెడ్ల కుంట గ్రామానికి చెందిన ముత్యాల శిరీష తో కలెక్టర్ మాట్లాడారు, డాక్టర్లు వైద్యం సరిగానిర్వహిస్తున్నారా, సకాలంలో మందులు అందజేశారా, పుట్టిన బాబుకు వ్యాక్సినేషన్ చేశారా లేదా అని శిరీషను కలెక్టర్ అడిగారు. అక్కడనుండి కొత్తగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ రూమును పరిశీలించారు, కొత్త బ్లాక్ కొరకు జరుగుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. లేఅవుట్ ను పరిశీలించి వారానికి ఒకసారి జరుగుతున్న పనుల యొక్క నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ ఆలి, డిసిహెచ్ఎస్ యస్. వెంకటేశ్వర్లు డాక్టర్ దశరథ సిబ్బంది పాల్గొన్నారు.



# డివైడర్ నిర్మించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం.



**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా దేవరకొండ మండల పరిధిలోని కొండ భీమనపల్లి గిరిజా నగర్ తండా బొల్లిగుట్ట తండా కు సమీపాన ఉన్నటువంటి జాతీయ రహదారి నేషనల్ హైవే 167 పై డివైడర్లు లేక తరచూ ప్రమాదాలు జరుగుచున్నందున డివైడర్లు మంజూరు చేయాలని కొండ భీమనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునుకుంట్ల విష్ణువర్ధన్ రెడ్డి ఎర్ర ఆంజనేయులు గ్రామ శాఖ అధ్యక్షులు వర్రె వెంకటయ్య సీనియర్ నాయకులు పాండు కార్యకర్తలతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి వినతిపత్రం ఇచ్చారు. జాతీయ రహదారి నేషనల్ హైవే 167 రహదారి మార్గాన అనేక భారీ వాహనాలు కార్లు ఇతర వాహనాలు నిత్యం వేల సంఖ్యలో వెళ్లే రహదారి కి డివైడర్లు లేక తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. డివైడర్లు లేని కారణంగా ఇటీవల కాలంలో ప్రమాదాల బారిన పడి ఏడుగురు వ్యక్తులు మరణించారు కొందరికి తీవ్రమైన గాయాలు అయ్యాయి మూగజీవాలకు కూడా ప్రాణ నష్టం కలిగే అవకాశాలు ఉన్నందున వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి త్వరలోనే డివైడర్ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, నాగరాజు శరావత్, బాలు, లోకేష్, యాదయ్య, చంద్రయ్య, ఈశ్వర్, నగేష్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు టేబులు పంపిణీ.

**తిరుమలగిరి ,అక్షిత ప్రతినిధి :**

తిరుమలగిరి మండలంలోని తొండ ప్రభుత్వ పాఠశాలలోనే ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని విజ్ఞాన భారతీయ ఇంజనీరింగ్ కళాశాల చైర్ పర్సన్ గౌతమ్ రావు అన్నారు వి బి ఐ టి కళాశాల చెందిన పలువురు విద్యార్థులు స్ట్రీట్ అవసరమైన అవసరాలను గుర్తించి రెండు లక్షల రూపాయల విలువైన సైన్స్ ల్యాబ్ వస్తువులు కంప్యూటర్ టేబుల్స్ సౌండ్ సిస్టం సీసీ కెమెరాలను గురువారం పాఠశాలకు అందించారు ఈ సందర్భంగా గౌతమ్రా మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యత ఉండాలని యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు ప్రభుత్వ పాఠశాలను యువత బలోపేతం చేయాలని కోరారు. గ్రామాలలో అందరూ కలిసికట్టుగా ఉంటే అభివృద్ధి చెందుతాయని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని విద్యార్థులు యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ అలరించాయి ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ శాంతయ్య, హైదరాబాద్ డిప్యూటీ డిఈఓ



గాజుల శ్రీనివాస్, స్వరూపా, రాణి , పోతులయ్య ,స్నేహ రెడ్డి బాలాజీ ,ఎన్ శాతవాహన రావు ,రామాంజనేయ, సోమనారాయణ ,వినోద రావు, పుల్లయ్య ,వెంకన్న లక్ష్మయ్య ,ఎస్ఎంసి చైర్మన్ మేడా అనిత , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 45 లక్షల నిధులతో వరద నీటి కాల్వ నిర్మాణం..

## ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం..

## పి ఏ సి చైర్మన్ అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషినగర్ కాలనీ లోని నారాయణ కాలేజ్ నుండి దీప్తి శ్రీ నగర్ కాలనీ లోని సాయి సుకదం అపార్ట్మెంట్ వరకు రూ. 45లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణం పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్బంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 45 లక్షల రూపాయల నిధులతో వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినది అని, వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని , వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండా , వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. త్వరలో నే వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని ,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు. వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పై అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని , చుట్టుపక్కల కాలనీ వాసులకు ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు స్వాంతన చేకూరునని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏ ఈ సంతోష్ వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్, నాయకులు అక్బర్ ఖాన్, ఇబ్రహీం,నరేందర్ బల్లా, యూసఫ్, సందీప్ రెడ్డి, మహ్మద్ ఖాజా కాలనీ వాసులు పాల్గొన్నారు.

# హాస్టల్స్‌లో పదోవ తరగతి విధ్యార్థులకు ప్రోత్సాహం

## -ఏఎస్ సిడివో కొత్త వెంకటేశ్వరరావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మధిర డివిజన్ లోని మధిర బోనకల్ చింతకాని ఎర్రుపాలెం వైరా కొణిజెర్ల మండలంలో షెడ్యూల్డ్ కులాల సహాయ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి కొత్త వెంకటేశ్వరరావు పని చేస్తున్నారు. వీరి పర్యవేక్షణలో ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు 10 వ తరగతి 2024-25 ఫలితాలలో 9 వసతి గృహములలో వంద శాతం ఫలితాలు సాధించారు. మధిర డివిజన్ ను జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచారు.అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం 10 వ తరగతి లో అత్యధిక మర్క్స్ సాధించిన షైక్. హసీనా (మధిర) షేక్ హసీనా 524 మార్కులు సాధించింది.పి. వేణు (వైరా) 508 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అత్యధిక మార్కులు సాధించిన వీరికి మొదటి బహుమతి 2116/- రెండోవ బహుమతిగా 1116/- సహాయ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు వ్యక్తిగతంగా వారి తండ్రి కీర్తి శేషులు కొత్త ముత్తయ్య జ్ఞాపకార్థంగ అందజేసినారు. 100 శాతం ఫలితాలు సాధించిన వసతి గృహ సంక్షేమ అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ లోని వసతి గృహ సంక్షేమ అధికారులు తెలుగు వెలుగు సాహితి వేదిక ద్వారా భారత రత్న పీవీ నరసింహారావు జాతీయ అవార్డు తీసుకున్న కొత్త వెంకటేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. భవిషత్తులో అనేక అవార్డు లు తీసుకోవాలని సామజిక రంగాలలో అనేక సేవ కార్యక్రమాలు చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ లోని వసతి గృహ సంక్షేమ అధికారులు సిహెచ్ ధనలక్ష్మి ఎమ్ నాగ శివస్వప్న పి కృష్ణ వేణి ఎస్ కె హసీనా జి వెంకటేశ్వర్లు ఎస్కె జానీ బేగం వి మార్తమ్మ కె శరత్ బాబు కె అంజిబాబు ఈ కృష్ణంరాజు కె.వెంకటేశ్వర్లు రాజేశ్వరావు కె ప్రభాకర్ రావు కార్యాలయ సిబ్బంది సి హెచ్ ప్రశాంత్ పి కృష్ణ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క మహిళ ఆర్థిక అభివృద్ధి సాధించాలి...!

## సంఘంలోని తోటి మహిళలకు చేయూత అందించాలి...!!

## వ్యాపార రంగాలలో మహిళలదే పై చేయి కావాలి...!!!

## ఆర్థిక రంగాన్ని శాసించే స్థాయికి మహిళలు ఎదగాలి...!!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం జనగామ పట్టణంలోని ఓం సాయి గార్డెన్స్ లో ఇందిర మహిళ శక్తి సంఘాల సంబరాలు వేడుకల కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆధ్వర్యంలో నిర్వహించగా ఆర్.టి.ఐ. సభ్యులు అభి గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని కేక్ ను కట్ చేసి మహిళలకు స్ఫూర్తి ఇచ్చారు.ఈ సందర్భంగా మహిళ సంఘాలు పలు వ్యాపార రంగాలలో ప్రావీణ్యత సాధిస్తూ అభివృద్ధి పథంలో సాధికారత దిశగా దూసుకుపోతున్న నేపద్యాలను సభ దృష్టికి తీసుకొచ్చారు.కలెక్టర్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో వ్యాపార రంగాలలో మరింత ప్రావీణ్యత పొంది అభివృద్ధి పై పట్టు సాధిస్తూ... ఆర్థిక రంగాన్ని శాసించే స్థాయికి ఎదగాలన్నారు. మహిళలందరు కోటీశ్వరులు కావాలన్నారు. మహిళలకు ఇందిర మహిళ క్యాంటీన్ లు కలక్టరేట్ లో, జనగామ మున్సిపాలిటీలో, పాలకుర్తిలో, బచ్చన్నపేటలో ఏర్పాటు చేయగా విజయవంతంగా నిర్వహించడంతో అభినందించారు. ప్రభుత్వం తోడ్పాటు అందిస్తున్నందిన పరిశ్రమల పై దృష్టి పెట్టాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు, ధాన్యం కొనుగోళ్లతో ఇప్పటికే అభివృద్ధి పథంలో రాణిస్తున్నారని, ఇదే స్ఫూర్తితోబస్ ల కొనుగోలు చేపట్టారని, సోలార్ యూనిట్ల స్థాపన, పెట్రోల్ బంక్ ల ఏర్పాటు తో కోటీశ్వరులు కావాలన్నదే ప్రభుత్వ



ఆశయం అన్నారు. ప్రతి సెంటర్ లో ఆగస్టు 15వ తేదీ లోపు 50 వనిత టి స్టాల్ లను చేపట్టాలన్నారు.పిల్లలను చదివించాలని, ఆడపిల్లలను తప్పక చదివించాలని, విద్యతో రాణిస్తే భవిష్యత్ పై నమ్మకం ఏర్పడుతుందన్నారు.స్కూల్ యూనిఫామ్ లను పాఠశాలలు ప్రారంభంలోనే మొదటి జత అందించి సత్తా చాటారన్నారు.సఖి సెంటర్ ను మహిళలు ఉపయోగించు కోవాలన్నారు.మన ఊరు... మన నీరు కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో సోక్ పిట్ ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఉద్యమంలా చేపట్టి విస్తృత పరచాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డి.ఆర్.డి.ఓ.నూరుద్దీన్, డి.పి.ఎం. నళిని నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇన్‌స్పెక్టర్ షకూర్ కు సన్మానం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.ఏ. షుకూర్‌కు కేంద్ర ప్రభుత్వం ఉత్కృష్ట సేవా పతకాన్ని ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఈ అవార్డుకు ఎంపికైన మొదటి అధికారి షుకూర్ కావడం గమనార్హం. ఈ సందర్భంగా వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి చాటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పీఎస్‌లో ఇన్‌స్పెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజ్ ట్రస్టీ డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వంచే అత్యుత్తమ అవార్డు పొందడం పోలీస్ శాఖకే కాకుండా ఓరుగల్లుకు కూడా కీర్తి ప్రతిష్టలు తేవడం చాలా సంతోషకర విషయమని అన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా షుకూర్ మాట్లాడుతూ.. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, పోలీస్ విభాగంలో ఉత్తమ సేవలకు ఇది గీటురాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, కోఆర్డినేటర్ మోహన్, వారణాసి తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి...

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

ప్రజలు బ్యాంకు సేవల పై అవగాహన కలిగి ఉండాలని...గ్రామీణ ప్రాంతంలో బ్యాంకు సేవలు విస్తరించాలని... వీఎస్ఆర్ నగర్ లోనే బ్యాంకు సేవలు అందిస్తున్నామని... టీజీవీబీ బచ్చన్నపేట మేనేజర్ గురుప్రీత్ సింగ్ సూచించారు. గురువారం వి ఎస్ ఆర్ నగర్ గ్రామంలో బ్యాంకు మిత్ర కోనేటి వాణిశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులకు బ్యాంకు సేవలు చేరువ చేయడానికి గ్రామంలో బ్యాంకు మిత్రను ఏర్పాటు చేశామన్నారు. బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. బీమా సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలోనే డబ్బులు జమ, డ్రా, రుణాలు




చెల్లించే అవకాశం కల్పించామన్నారు. గ్రామస్తులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోనేటి స్వామి,గ్రామస్తులు సత్యనారాయణ మోతే రాజు నాగరాజు నరేశ్, లలిత మౌనిక స్వర్ణ అక్షిత , లక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాసరలో సీట్ సాధించిన పెంచికల్‌దిన్నే విద్యార్థిని

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**



సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె లో పదవ తరగతి పూర్తి చేసిన జి.శృతి రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ, బాసరలో రెండవ జాబితాలో సీటు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని జి శృతి ని,మరియు తల్లిదండ్రులు శోభా, సతీష్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు, ఉపాధ్యా యులు టి రాఘవరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, ఎల్ గోపయ్య, కె ఆర్ శ్యాంసుందర్రావు, ఎస్ అనిల్ కుమార్, కె.సైదులు, డి ఏసుపాదం, బి లింగయ్య, ఎం శ్రీనివాసరెడ్డి తదితరులు అభినందించారు.

# కొంపల్లి మున్సిపాలిటీకి నిధులు మంజూరు...

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక చొరువతో కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు 12 కోట్ల 28 లక్షల నిధులు మంజూరు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కొరకు పార్టీ నాయకులు పలు సమస్యలు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకొనివచ్చిన వెంటనే మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి బిటి రోడ్లు,సిసి రోడ్లు, డ్రైనేజీ,చెరువు సుందరికరణ, మౌలిక సదుపాయలకు 12 కోట్ల 28 లక్షలు మంజూరు చేపించడం జరిగింది.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గురువారం. దూలపల్లి లోని పలు కాలనీలు, కొంపల్లి ఊరచెరువును కాలినడకన సందర్శించి అక్కడి ప్రజతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అందులో భాగంగా జిమ్మి దేవేందర్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని అభివృద్ధి పనులను కొంపల్లి మున్సిపాలిటీ ప్రజలకు తెలియజేసారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్.మాట్లాడుతూ.కుత్బుల్లాపూర్ నియోజ కవర్గంలోని అన్ని డివిజన్, మున్సిపాలిటీలో దశలవారీగా అభివృద్ధి పనులు చెప్పాడుతామని హామీ ఇచ్చారు.పత్రిక సమావేశం ద్వారా కొంపల్లి మున్సిపాలిటీ ప్రజల తరుపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కాండడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, కౌన్సిలర్ బి.శివ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,కావాలి శివాజీ,అంజి ముదిరాజ్, షేక్ ఇబ్రహీం, జయాభేరి గోపాలరెడ్డి,అశోక్ రెడ్డి,పూర్ణచంద్ర రావు, నవీన్ ముదిరాజ్, రాము గౌడ్,రాజేష్ గౌడ్ సాయి యాదవ్, నాగరాజు యాదవ్, దప్పు నరేందర్,కుట శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, చందర్ నాయక్, విజయ్ నాయక్ , రాజశేఖర్ గార్లతో పాటు కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# నర్సయ్య గూడెం లో కరెంట్ షాక్ తో గేదె మృతి.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డ్ నరసయ్య గూడెంలో ఉమ్మడి సైదమ్మ గేదెలు మేపుతుండగా మేత కొరకు గేదె చెరువు కుంటపైన ఒక బావి దగ్గర వెళ్లగా, మోటార్ వైరు కింద పడి ఉన్న తీగ తొక్కగా అక్కడికక్కడే చనిపోయింది. గేదె సుమారు 70 వేలు ఖరీదు ఉంటుందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు టై బెల్టు లు అందజేత

**డిండి, అక్షిత ప్రతినిధి :**

డిండి పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్ వాస్తవ్యులు కుకుడాల



రాములు అయన సతీమణి జ్ఞాపకార్థం మేరకు 200 మంది విద్యార్థులకు టై బెల్ట్ అందజేశారు.అయన కు పాఠశాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నది

### ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు

### సమస్యలను పరిష్కారం చేసి అట్టడుగు వర్గాల అభివృద్ధికి జర్నలిజం కృషి ఎంతో అవసరం





**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతనంగా ఎన్నికైన వరంగల్ జిల్లా కమిటీ గురువారం పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా తమను కలిసిన జర్నలిస్టుతో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జర్నలిజం విలువలు పెంచేందుకు జర్నలిస్టులు కృషి చేయాలని సమాజంలో అట్టడుగు వర్గాల పట్ల సామాజిక కోణంలో తమ సేవలు అందించాలని జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తమ నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఏ అవకాశం ఉన్న చేసేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యేలుగా తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు జక్కుల విజయకుమార్ ప్రధాన కార్యదర్శి బొట్ల స్వామిదాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్ సంయుక్త కార్యదర్శి బావండ్లపల్లి కిరణ్, ఉపాధ్యక్షుడు వెల్దీ రాజేందర్, సభ్యులు శ్రీనివాస్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో పోలీసు భరోసా

### విద్యార్థినులు చదువుపై ఆసక్తి చూపించి,క్రమశిక్షణతో కూడిన జీవితం గడపాలి

### హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు.

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "పోలీసు భరోసా" కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ పాఠశాల స్థాపన లక్ష్యం పేద మరియు వెనుకబడిన తరగతుల బాలికలకు ఉత్తమ విద్య అందించడమేనని అన్నారు. విద్యార్థినులు చదువుపై ఆసక్తి చూపించి క్రమశిక్షణతో కూడిన జీవితం గడపాలని సూచించారు. సమాజంలో మహిళల ప్రాధాన్యత ఎంతో ఉందని,మానసికంగా ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. వారు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై స్పష్టత ఇచ్చి,చిన్నప్పటి నుంచే బాలికలు తమ సురక్షిత పరిధిని అర్థం చేసుకోవాలన్నారు. చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన,మంచి స్నేహితులతో కలిసిమెలిసి ఉండడం,ఇబ్బందులను ఉపాధ్యాయులకు తెలియజేయడం వంటి విషయాలపై వివరంగా మాట్లాడారు. విద్యార్థినులు చదువుకునే వయస్సులో ప్రేమ వంటి ఆకర్షణలకు లోనై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,ఆత్మహత్యల ధోరణిని వీడాలని,ఏవైనా వేధింపులు ఎదురైతే వాటిపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని



సూచించారు. అలాగే వారు తమ లక్ష్యాలను స్పష్టంగా ఎంచుకుని కష్టపడి చదివి భవిష్యత్తు పునాది తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు,పాఠశాలకు మంచి పేరు తెచ్చేలా ప్రవర్తించాలన్నారు. బాలికల రక్షణ చట్టాలు,షీ టీమ్స్,పోలీసు శాఖ లక్ష్యాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్,కస్తూర్భ స్కూల్ ఎస్ఓ శైలజ,మహిళా కానిస్టేబుళ్లు,పోలీసులు సిబ్బంది,విధ్యార్థినులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టో శ్రీ చైతన్య, నేరేడుచర్ల విద్యార్థుల హవా.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ టాలెంట్ టెస్ట్ 2025లో ద్వితీయ బహుమతి సాధించిన శ్రీ చైతన్య పాఠశాల, నేరేడుచర్ల బ్రాంచ్ విద్యార్థులను ప్రిన్సిపల్, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఇటీవల జరిగిన స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టో ప్రభంజనం సృష్టించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... అమెరికాలోని ఎన్ఎస్ఎస్ స్పేస్



సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025లో జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతి "ఎంబార్ గ్లో" ప్రాజెక్టు అందుకోవడం హర్షనీయమని, ఈ ప్రాజెక్టును విజయవంతంగా సాధించిన విద్యార్థులు ఏ జాన్ పాల్, ఎం హర్షిత్ వర్మ, ఏ శశాంక్, ఆర్ లక్ష్మీదీపక్, టి పార్థు, డి సాత్విక్ రెడ్డి, జి షణ్ముఖ్తేజ్ష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్,మరియు శ్రీవిద్య మేడం,ఏజిఎం సుజిత మేడం, కోఆర్డినేటర్ వెంకట్ సార్, ప్రిన్సిపాల్ డి సత్యనారాయణ , డీన్ విజయకృష్ణ , నాసా ఇన్చార్జి శ్రీదేవి , విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇటువంటి ఎన్నో బహుమతులను సాధించి,తల్లిదండ్రులకి గురువులకి సమాజానికి మంచి పేరు తేవాలని కోరారు. వీరితో పాటు ఉపాధ్యాయ బృందం,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రకళ ఫెర్టిలైజర్స్, షాపును ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని మేళ్లచెరువు రోడ్డు లో గల చంద్రకళ ఫెర్టిలైజర్ షాపును గురువారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడ ఉన్న యూరియా డిఏపి ఇతర స్టాకును పరిశీలించారు. యూరియా డిఏపీలను రైతులకు ఎంతకు అమ్ముతున్నారో తెలుపవలసిందిగా దుకాణ యజమాని పూర్ణచంద్రరావుని కలెక్టర్ అడగగా, యూరియాను 266 డిఏపి 1350 అమ్ముతున్నట్లు ఆయన కలెక్టర్కు వివరించారు. అనంతరం కలెక్టర్ స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అలాగే రైతులకు అందిస్తున్న బిల్బుక్కును రసీదులను పరిశీలించారు. ఎక్కువగా ఇక్కడ అమ్ముతున్న విత్తనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, సకాలంలో ఎరువులను అందజేయాలన్నారు. వ్యవసాయ



అధికారి ఎప్పటికప్పుడు నిల్వలను పరిశీలించి రైతులకు ఎలాంటి లోటులేకుండాచూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, ఏవో రజిని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేందుకు కృషి చేయాలి.

జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్.



**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఆగస్టు 15 నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురువారం కోదాడ పట్టణంలోని జడ్.పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు పదవ తరగతి విద్యార్థుల పఠన నైపుణ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేసి, గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలను ఈ విద్యా సంవత్సరం నిర్వహించే యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు. బేస్ లైన్ టెస్ట్ ఫలితాలను సమీక్షించి విద్యార్థుల్లో ఇంకా సామర్థ్యాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో 20 లక్షలతో నిర్మించబడుతున్న ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్ పనుల పురోగతిని, నూతనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. బాలికలకు ప్రత్యేకంగా టాయిలెట్ల నిర్మాణానికి 7 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ వాటి నిర్మాణానికి ఆదేశించారు. అలాగే బాలుర టాయిలెట్స్ నిర్మాణానికి, పాఠశాలలో అసంపూర్తిగా నిర్మించబడి ఉన్న తరగతి గదులను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవడానికి ఇంజనీరింగ్ శాఖ వారికి పలు సూచనలు చేశారు. ప్రత్యేకంగా బడి తోటను పరి శీలించి దాని అభివృద్ధి గురించి పలు సూచనలు చేస్తూ పాఠ శాలలో పెద్ద ఎత్తున మొక్కలను నాటి సంరక్షించాలని అందుకు గాను మున్సిపల్ శాఖ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, మండల విద్యాధికారి సలీం షరీఫ్, ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు మార్కండేయ, ఉపాధ్యాయులు బడుగుల సైదులు వేణు జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్

**మిర్యాలగూడ, జూలై 17 అక్షిత ప్రతినిధి :**

ఈ నెల 21 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎన్ఎస్పీ అతిథి గృహంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లపై చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం యధావిధిగా ఆమోదించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో అగ్రకులాలకు రాత్రికి రాత్రే 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని బీసీ రిజర్వేషన్ విషయంలో ఎందుకు నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ ప్రాంత బీజేపీ యంపిలు కేంద్రం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోధించి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చే విదంగా భాద్యత తీసుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, ఎర్రవెల్లి దుర్గయ్య, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్, నక్క నాగరాజు, పాల్గొన్నారు.

# కేటీఆర్ రీకాల్ కాదు.. కాంగ్రెస్ సర్కారు రీఎలక్ట్

**రాజకీయాల్లో పరుష పదజాలానికి బ్రాండ్ అంబాసిడర్లు**

**రూ.42వేల కోట్ల పెండింగ్ బిల్లులు ఎగ్గొట్టిండ్రు**

**రూ.7 లక్షల కోట్ల అప్పు వదిలేసిపోయిండ్రు**

**అందిన కాడికి అమ్ముకుని పరారయిండ్రు**

**బీఆర్ఎస్ దోచుకున్న డబ్బు రికవరీ చేయ్యాలి**

**ఒక్క లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చ పెట్టించే బాధ్యత నాది..**

**చర్చించుకుందాం..**

**నిజాలు చెబుదాం**

**నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి**



**మిర్యాలగూడ జూలై 17 అక్షిత ప్రతినిధి :**

మిత్రమా కేటీఆర్ ఫ్రస్టేషన్ లోపల పెట్టుకో.. ప్రజల మీద చూపెడితే సహించబోరని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. గురువారం ఆయన కార్యాలయం నుండి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అహంకారపూరిత మాటలపై సర్వే చేయించుకో ప్రజల్లో ఎంత చులకనయ్యారో తేలుతుందన్నారు. రాజకీయాల్లో పరుష పదజాలానికి బ్రాండ్ అంబాసిడర్లు అయ్యారని , లీడర్లు కావాలనుకునేటోళ్లకు బూతులు, పిచ్చి వాగుడును ట్రెండ్‌గా మార్చారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ రీకాల్ పెట్టడం కాదు కాంగ్రెస్ సర్కార్ మళ్లీ మళ్లీ రీఎలక్ట్ అవుతుందని, ఆ దిశగా కాంగ్రెస్ సర్కార్ పాలన సాగిస్తుందని గుర్తు చేశారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇస్తూ గురుకులాలకు ఇవ్వడం లేదంటూ ఆరోపణలు చేస్తున్నారని, మీరు దిగిపోయే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాళా తీయించింది మీరు కాదా? అని ప్రశ్నించారు. రూ.42 వేల కోట్ల పెండింగ్ బిల్లులు వదిలేసిపోయారని, అందినకాడికి అమ్ముకుని పరారైన సంగతి మర్చిపోయారా? అని నిలదిశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంకా మెతకగా వ్యవహరిస్తున్నారని, ఇకనైనా బీఆర్ఎస్ దొంగలు దోచుకున్న డబ్బును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సైతం బీఆర్ఎస్ లీడర్లు దోచుకుని తిన్నారని మాటిమాటికి అనడం కంటే బీఆర్ఎస్ దోచుకుని తిన్న లెక్కలు ప్రజల ముందు పెడితేనే నిజానిజాలు ఎంటో తెలుస్తాయని వివరించారు.

## ఫామ్‌హౌస్‌లో చర్చకైనా రెడీ

బీఆర్ఎస్ లీడర్లు ఒకరేమో ప్రెస్‌క్లబ్ అంటరు ఇంకొకరు మేడిగడ్డ కాడ మరొకరు నాగార్జునసాగర్ సందులళ్ల, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వద్ద అంటూ గప్పాలు కొడుతున్నారని ఎంపీ రఘువీర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇలాంటి టైమ్ వేస్ట్ ముచ్చట్ల కంటే నిజంగా చర్చకు రావాలంటే బీఆర్ఎస్ శాసనసభ పక్షం నుంచి ఒక్క లేఖ రాయండని సూచించారు. శాసనసభలో చర్చ పెట్టించే బాధ్యత నేనే తీసుకుంటానని క్లారిటీ ఇచ్చారు. ఒకవేళ కేసీఆర్ ఆరోగ్యం సహకరించకపోతే మేమే ఫామ్‌హౌస్‌కు వచ్చి అక్కడే మీడియా సమక్షంలో చర్చించి తేల్చుకుందామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టు గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నాయకులు దొంగలెక్క దిక్కుకొకడు పోయి వస్తవా..? రావా.. అంటూ సవాల్ విసరడం సిగ్గు చేటని, నిజాలు చెప్పే దమ్ము లేనప్పుడు సవాళ్లు ఎందుకని ప్రశ్నించారు. దేశంలో అత్యధికంగా ఇరిగేషన్ సాగు సాగర్‌లోనే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని రఘువీర్ రెడ్డి చెప్పారు. 40 ఏండ్లు నాగార్జునసాగర్ నియోజకవర్గానికి జానారెడ్డి ఏం చేశారంటూ అడిగారని, ఒకసారి జానారెడ్డి ఏం చేశారో పూర్తిగా తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. దేశంలోనే అత్యధికంగా నీటిపారుదల ప్రాజెక్టుల కింద సాగవుతున్న భూమి నాగార్జునసాగర్ నియోజకవర్గంలోనే అత్యధికమని తేల్చిచెప్పారు. పూర్తిగా తెలుసుకుని మాట్లాడాలనీ మీ మాటలకు ప్రజలు నవ్వుకుంటారని ఎద్దేవా చేస్తు జగదీష్ రెడ్డికి సవాల్ విసురు తున్నామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నియోజకవర్గాల వారీగా లెక్కలు తేలుద్దాం రండి చర్చ పెట్టి ప్రజలకు నిజాలు చెబుదామని పిలుపునిచ్చారు. కాళేశ్వరం కూలిపోయింది నిజం కాదా? యావత్ తెలంగాణ ప్రజలు చూసింది నిజం కాదా? మళ్లీ బీఆర్ఎస్ నీళ్లు నింపండి అంటూ కొత్త రాగం అందుకుందన్నారు. నీళ్లు నింపితే ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోతుందని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని, ఏకంగా 45 గ్రామాలు ప్రాజెక్టు నీటికి నామరూపాల్లేకుండా కొట్టుకుపోతాయని చెప్పారని గుర్తు చేశారు. ఇది ఫాస్ట్ యుగమని, ప్రజలకు జరిగేవన్నీ తెలుసని, చేసిన పాపం పనులను సైతం ధైర్యంగా చెప్పుకోవడం మీకే చెల్లుబాటవుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీకిందేమీ లేదని, ఎంపీ ఎన్నికల్లో జీరోనని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మొత్తం కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు.బేసిన్ ల్లేవ్ బేషజాలు లేవన్నది కేసీఆర్ కాదా?గతంలో బేసిన్ ల్లేవ్ బేషజాల్లేవ్ రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పింది కేసీఆర్ కాదా? అని రఘువీర్ రెడ్డి నిలదీశారు. 3వేల క్యూసెక్కుల నీరు వృథాగా పోతుందని, తీసుకెళ్లండని చంద్రబాబుకు చెబితేనే బనకచర్ల ప్రాజెక్టు మొదలుపెట్టారని క్లారిటీ ఇచ్చారు. మాట మార్చడంలో బీఆర్ఎస్ లీడర్లకు కనీసం సిగ్గు అన్పించడం లేదా? అంటూ చురకలు అంటించారు. జగదీష్ రెడ్డి కాంగ్రెస్ స్వయంకృతాపరాధం వల్లే 2వేల ఓట్లతో గెలిచారని గుర్తు చేశారు. జగదీష్ రెడ్డి మూడుసార్లు గెలిచినా 30 శాతం ఓట్లు దాటలేదని, మీరు గెలిచేందుకు కేసీఆర్ కారణం కాదన్నారు. సంకినేని వెంకటేశ్వరరావు పోటీ చేసిన ప్రతిసారి 30 వేల నుంచి 40 వేల ఓట్లు పట్టుకుపోవడం వల్లే జగదీష్ రెడ్డి గెలిచారని, సంకినేని ఫొటో ఇంట్లో పెట్టుకోవాలని సూచించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 50వేల ఓట్ల మెజార్టీతో గెలిచారని, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్కసీటు బిఆర్ఎస్ కు రాదన్నారు. ఇప్పటికైనా భాష వ్యవహారం మార్చుకోవాలని హితవు పలికారు.